## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



RNI:TGTEL/25/A1882

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి:1, సంచిక:35 | volume::1, Issue:35 | సోమవారం 01 సెప్టెంబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00


## అసెంబ్లీలో కాళేశ్వరం రచ్చ
## సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు




కాళేశ్వరం కమిషన్ రిపోర్టులో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం అసెంబ్లీలో జరుగుతున్న కాళేశ్వరం నివేదిక చర్చలో భాగంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ది కల్వకుంట్ల కుటుంబం కాదు కలవకుండా చూసే కుటుంబం అని ఆరోపించారు. సరైన ప్రణాళిక లేకుండా మేడిగడ్డ నిర్మాణం చేపట్టారని తెలిపారు. 3 ప్రాజెక్టుల ప్రణాళిక, నిర్మాణంలో పూర్తి లోపాలు ఉన్నాయని పేర్కొన్నారు. కాళేశ్వరంలో తప్పిదాలున్నాయని నిపుణుల కమిటీ సూచలను కూడా గత ప్రభుత్వం పట్టించుకోలేదని మండిపడ్డారు. భూగర్భ పరిస్థితులు దృష్టిలో పెట్టుకోలేదని నివేదికలో ఉందని స్పష్టం చేశారు. కాళేశ్వరం చర్చకు మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి వస్తే బాగుండేదని.. సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. అలాగే.. బీసీలకు అవమానంచేలా తప్పుడు సమాచారం వ్యాప్తి చేయొద్దని బీఆర్ఎస్ నేతలకు సీఎం హితవు పలికారు. బీసీ కమిషన్ మొత్తం వివరాలు సేకరించి ప్రభుత్వానికి ఇచ్చిందని వివరించారు. బీసీల్లో అపోహలు సృష్టించేలా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతున్నారని ఆరోపించారు. బీసీ బిల్లుపై గంగులకు పూర్తి అవగాహన ఉందని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ నేతల ఆదేశాలకు అనుగుణంగా గంగుల బీసీ బిల్లును తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు.

## డిజిటల్ అరెస్టు పేరుతో
## వృద్ధుడికి బెదిరింపులు



- రూ.12 లక్షల బదిలీకి సిద్ధమైన బాధితుడు...
- బ్యాంకు సిబ్బంది అప్రమత్తతతో తప్పిన ముప్పు...


రాష్ట్రంలో సైబర్ మాయగాళ్ల చేతిలో మోసపోతున్న కేసులు రోజుకు కనీసం పదుల సంఖ్యలో వెలుగులోకి వస్తున్నయంటే ఆశ్చర్యపోవాల్సిన అవసరమే లేదు. నకిలీ వెబ్?సైట్లు, పెట్టుబడుల పేరుతో మోసాలు చేస్తున్నారు. అలాగే ఆన్‌లైన్ ట్రేడింగ్ ఉచ్చు, ఉద్యోగాల పేరుతో యువతకు ఏర, ఇలా చెప్పుకుంటే పోతే ఎన్నో రకాలుగా మోసాలు చేస్తున్నారు. ఎందరో డబ్బులు కాజేసారు. ఈ మధ్యకాలంలో అయితే రిటైర్డ్ ఉద్యోగులకు డిజిటల్ అరెస్టు పేరుతో ఫోన్ కాల్స్ చేసి బెదిరిస్తున్నారు. కొన్ని కేసులు అయితే పోలీసులకు కూడా అంతుచిక్కకుండా పోయాయి. మీ ఆధార్ నెంబర్‌తో 30 సిమ్‌లు తీసుకున్నారు. మీ బ్యాంకు అకౌంట్ ద్వారా రూ.3 కోట్లు లావాదేవీలు జరిగాయి. మీ అకౌంట్‌లో రూ.30 లక్షలు ఉన్నాయి. మానవ అక్రమ రవాణాలో మీ పాత్ర ఉంది. పలువురికి మీరే టిక్కెట్లు తీసి పంపించారు. మీ మీద ముంబైలో కేసు నమోదైంది. కేసు నుంచి తప్పించుకోవాలంటే డబ్బులు కట్టాలి. విజయవాడ మొగల్రాజపురానికి చెందిన వృద్ధుడు సిహెచ్.పూర్ణచంద్రరావు(78)కు మూడు రోజులుగా సైబర్ నేరగాళ్ల నుంచి వచ్చిన బెదిరింపులు ఇవి. కంగారుపడిన ఆయన భార్యతో కలిసి బ్యాంకుకు వెళ్లి సైబర్ నేరగాళ్లు చెప్పిన బ్యాంకు ఖాతాలకు నగదు పంపించేందుకు సిద్ధమయ్యారు. కంగారు పడుతున్న భార్యాభర్తలను గమనించిన బ్యాంకు సిబ్బంది అప్రమత్తమయ్యారు. వివరాలు అడిగితే ఆస్ట్రేలియాలోని కొడుకుకు పంపిస్తున్నామని చెప్పారు. అయినా నమ్మకం కుదరక సైబర్ క్రైం పోలీసులకు సమాచారం అందించడంతో డిజిటల్ అరెస్టు పేరుతో జరిగిన బెదిరింపులు బయటకు వచ్చాయి. దీంతో పోలీసులు నగదు బదిలీని నిలిపేశారు.

## చెన్నూరు SBI రూ. 13 కోట్ల స్కాం ను
## ఛేదించిన పోలీసులు





తెలంగాణలో సంచలనం సృష్టించిన మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని ఎస్ బీ ఐ బ్యాంకులో గోల్డ్ ఫ్రాడ్ కేసులో ప్రధాన నిందితుడు నరిగే రవీందర్ ను ఎట్టకేలకు పోలీసులు అరెస్ట్ చేశారు. రవీందర్ ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. ఆగస్టు 29న మంచిర్యాల జిల్లాలోని పలు ప్రైవేటు గోల్డ్ లోన్ సంస్థల్లో అర్ధరాత్రి వరకు పోలీసులు సోదాలు నిర్వహించారు. రవీందర్ తన మిత్రులతో ప్రైవేటు సంస్థల్లో పెట్టిన బంగారంను రికవరీకి చర్యలు చేపట్టారు అధికారులు. ఇవాళ (ఆగస్టు 30)న చెన్నూర్ పట్టణంలోని ముత్తూట్ ఫైనాన్స్ సంస్థలో తనిఖీలు నిర్వహిస్తారని సమాచారం. అయితే పోలీసులు నిందితులను తీసుకొస్తున్నారని తెలియడంతో భారీ ఎత్తున ముత్తూట్ ఫైనాన్స్ సంస్థకు తరలి వచ్చారు బ్యాంక్ ఖాతాదారులు. ఒక్కసారిగా ముత్తూట్ ఫైనాన్స్ సంస్థకు రావడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. మొత్తం రూ. 13 కోట్ల స్కాం... చెన్నూరు పట్టణంలోని ఎస్ బీ ఐ బ్యాంకులో గోల్డ్ ఫ్రాడ్ పై ఆగస్టు 23న పోలీసులకు ఫిర్యాదు చేశారు అధికారులు. బ్యాంకులో మొత్తంగా రూ. 12 కోట్ల 61 లక్షల విలువైన బంగారం, కోటి 10 లక్షల నగదు పోయినట్లు ఫిర్యాదు చేశారు. బ్యాంకులో సుమారు 449 మంది కస్టమర్లు బంగారం తాకట్టు పెట్టి గోల్డ్ లోన్లు తీసుకోగా అందులో 402 మందికిపైగా గోల్డ్ మాయమైందని ఫిర్యాదు చేశారు. బ్యాంకు అధికారుల ఫిర్యాదు మేరకు 10 మంది అనుమానితుల పైన కేసు నమోదు చేశారు పోలీసులు. ప్రధాన నిందితుడు బ్యాంకులో పనిచేసే క్యాషియర్ నరిగే రవీందర్ కీలకంగా వ్యవహరించారని పోలీసులు తెలిపారు.

## ప్రధాని షినవత్రాకు ఉద్వాసన




నైతిక ప్రవర్తన ఉల్లంఘనలకు పాల్పడినందున ప్రధాని పెటోంగ్ టార్న్ షినవత్రాను ఆ పదవి నుంచి తొలగిస్తున్నట్లు థాయ్‌లాండ్ రాజ్యాంగ న్యాయస్థానం శుక్రవారం వెల్లడించింది. అతిపిన్న వయసులోనే ప్రధాని అయిన షినవత్రా అధికారం చేపట్టిన ఏడాదికే ఆమె పదవిని కోల్పోవాల్సి వచ్చింది. కోర్టు తీర్పు పార్లమెంట్ ద్వారా కొత్త ప్రధాని ఎన్నికకు మార్గం సుగమం చేస్తుంది. జూన్ నెలలో లీకైన ఫోన్‌కాల్‌లో ఆమె కంబోడియా మాజీ నేత హున్‌సేన్‌ను వేడుకుంటున్నట్లు ఉందని, కంబోడియాకు అనుకూలంగా వ్యవహరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు నిర్ధారణ అయిందని ధర్మాసనం పేర్కొంది. దీన్ని నైతిక ప్రవర్తన ఉల్లంఘనగా వ్యాఖ్యానించింది. ఇరు దేశాల మధ్య సరిహద్దు వివాదం నెలకొన్న సమయంలో ఆమె ఫోన్‌కాల్ చేశారని పేర్కొంది. షినవత్రా తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం దేశ ప్రయోజనాలను పణంగా పెట్టారని, దేశ ఖ్యాతిని దెబ్బతీశారని, దీంతో ప్రజల విశ్వాసం కోల్పోయారని కోర్టు తీర్పు చెప్పింది. కొత్త ప్రధాని ఎన్నికయ్యే వరకూ డిప్యూటీ ప్రీమియర్ ఫుమ్తామ్ వెచాయుచారు బాధ్యతలు నిర్వహిస్తారు.

## రంబన్‌లో క్లౌడ్ బరస్ట్



ఉత్తర భారత్‌ను వరస మేఘ విస్ఫోటనాలు కలకలం రేపుతున్నాయి. ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని ధారవి గ్రామాన్ని క్లౌడ్ బరస్ట్ కబళిలించిన సంఘటన మరువక ముందే.. జమ్మూకశ్మీర్ లో వరుసగా రెండు క్లౌడ్ బరస్ట్‌లు హడలెత్తించాయి. తాజాగా రంబన్‌లో క్లౌడ్ బరస్ట్ కారణంగా నలుగురు చనిపోయారు. మరొకరు గల్లంతు అయ్యారు. భారీ వర్షాలు సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలుగిస్తున్నాయి. అయినప్పటికీ రెస్క్యూ సిబ్బంది బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. క్లౌడ్ బరస్ట్ కారణంగా అకస్మాత్తుగా వచ్చిన వరదలతో పలు ఇళ్లు జలమయమయ్యాయి. కల్వర్టులు, రోడ్లు ధ్వంసమయ్యాయి. వాతావరణ శాఖ భారీ వర్ష సూచనకు సంబంధించిన హెచ్చరిక జారీ చేసింది. ఆగస్టు 14న చిసోటిలో క్లౌడ్ బరస్ట్ కారణంగా సంభవించిన విపత్తులకు 65 మంది మృతిచెందారు. వీరిలో అధిక సంఖ్యలో పర్యాటకులున్నారు. ఈ ఘటనల్లో 100 మందికి పైగా ప్రజలు గాయపడ్డారు. ఇదేవిధంగా కథువా జిల్లాలో ఆకస్మిక వరదకు ఐదుగురు పిల్లలతో సహా ఏడుగురు మృతి చెందారు. మంగళవారం రియాసి జిల్లాలోని వైష్ణో దేవి మార్గంలో కొండచరియలు విరిగిపడి, 34 మంది యాత్రికులు ప్రాణాలు కోల్పోగా, 20 మంది గాయపడ్డారు. ఆకస్మిక వరదల తరువాత పరిస్థితిని సమీక్షించేందుకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆగస్టు 24న జమ్మూను సందర్శించారు

## వాయవ్య బంగాళాఖాతంలో
## కొనసాగుతున్న ఆవర్తనం



వాయవ్య బంగాళాఖాతంలో మంగళవారం సెప్టెంబర్ 2 నాటికి అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ప్రస్తుతం పశ్చిమ బెంగాల్, ఒడిశా తీరాలకు సమీపంలో వాయువ్య బంగాళాఖాతంపై ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. ఇది సముద్ర మట్టానికి సగటున 1.5 కిలోమీటర్ల నుంచి 5.8 కిలోమీటర్ల ఎత్తులో విస్తరించి ఉంది. ఈ ఆవర్తనం ప్రభావంతోనే అల్పపీడనం ఏర్పడనుందని, దీని ఫలితంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయని, తీర ప్రాంత ప్రజలు, లోతట్టు ప్రాంతాల వారు మరింత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసింది.

## స్థానిక పోరుకు వేళాయె



తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం నుంచి గ్రీన్‌సిగ్నల్ వచ్చింది. హైదరాబాద్‌లో శనివారం సమావేశమైన కేబినెట్ స్థానిక ఎన్నికలకు ఆమోదం తెలుపుతూ ఎన్నికల సంఘానికి లేఖ రాసింది. ఈనెల 28న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేయగా.. జిల్లా ఎన్నికల అధికారి, ఎంపీడీఓల ఆధ్వర్యాన పార్టీ నాయకులతో సమావేశాలు నిర్వహించారు. వార్డుల విభజనపైనా అభ్యంతరాలు స్వీకరించారు. అభ్యంతరాల పరిశీలన, పరిష్కారం అనంతరం వచ్చేనెల 2న ఓటర్ల తుదిజాబితా విడుదల కానుంది. ఎన్నికల సంఘం ప్రస్తుతం జీపీల వారీగా ఓటర్ల జాబితా విడుదల చేయడంతో తొలుత పంచాయతీ ఎన్నికలే జరుగుతాయని భావించారు. కానీ మొదట జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించి, ఆతర్వాతే పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తారని తెలుస్తోంది. మంత్రి మండలి లేఖ ఆధారంగా ఎన్నికల సంఘం ఏ ఎన్నికలకు, ఎప్పుడు నోటిఫికేషన్ విడుదల చేస్తుందోనన్న ఉత్కంఠ రాజకీయ వర్గాల్లో నెలకొంది.

# సొంత ఖర్చులతో రోడ్డుకు మరమ్మత్తులు




**–మెరుగు పడనున్న బస్సు ప్రయాణం..**

**కొడిమ్యాల:ఆగస్టు 31 మన వార్త ప్రతినిధి శ్రీనివాస్** కరీంనగర్ నుండి కొడిమ్యాల మీదుగా కోరుట్ల వెళ్లే బస్సు గత కొద్ది రోజుల నుండి రోడ్డు సౌకర్యం సరిగా లేకపోవడంతో అధికారులు నిలిపివేశారు దీంతో మేడిపల్లి, కథలాపూర్, కొడిమ్యాల మండలాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో స్పందించిన జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల రైతు ఐక్యవేదిక అధ్యక్షుడు ఏలేటి నరసింహారెడ్డి, బిజెపి నాయకుడు తిరుపతితో కలిసి సుమారు 50 వేల రూపాయల ఖర్చుతో రెండు కిలోమీటర్ల మేర దెబ్బతిన్న రోడ్డుకు మరమ్మతులు చేపట్టారు 60 నుంచి 70 ట్రాక్టర్ ట్రిప్పుల మొరాన్ని పోసి బ్లేడ్ బండి తో చదును చేసి బస్సు సౌకర్యాన్ని మెరుగుపరిచారు.కాగా బస్సు సౌకర్యాన్ని మెరుగుపరచాలని డిపో మేనేజర్ కు శనివారం వినతి పత్రం అందజేశారు దీనికి స్పందించిన అధికారులు మంగళవారం నుండి బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించారు ఓవైపు రోడ్డు రిపేరు కావడం మరోవైపు బస్సు సౌకర్యం మెరుగుపడంతో పలు గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# అల్వాల్‌లో రిచ్‌మ్యాక్స్ ఫైనెన్స్ కొత్త బ్రాంచ్ ప్రారంభం



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 31 మన వార్త**:అల్వాల్‌లో రిచ్‌మ్యాక్స్ ఫైనెన్స్ కొత్త బ్రాంచ్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కంపెనీ ప్రముఖులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి అద్దంకి దయాకర్ ఎమ్మెల్సీ ముఖ్య అతిథిగా హాజరై బ్రాంచ్‌ను ప్రారంభించారు. మైనంపల్లి హనుమంతరావు మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక ఆహ్వానితుడిగా పాల్గొని అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో రిచ్‌మ్యాక్స్ గ్రూప్ సిఎండీ అడ్వకేట్ జార్జ్ జాన్ వాలత్, డైరెక్టర్ జాలీ సి ఎం, నేషనల్ హెడ్ డైరెక్టర్ ప్రవీణ్ బాబు ఆర్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జోసెఫ్ అలెక్స్, రీజినల్ మేనేజర్ గడిబోనియా ఉపేందర్, బిల్డింగ్ ఓనర్ ఆకుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.రిచ్‌మ్యాక్స్ సంస్థ ఎల్లప్పుడూ కస్టమర్లకు విశ్వసనీయమైన సేవలను అందిస్తూ, ఆర్థిక రంగంలో నూతన అవకాశాలను సృష్టిస్తోంది.అల్వాల్ బ్రాంచ్ ప్రారంభం స్థానికులకు మరింత సౌకర్యాన్ని అందిస్తుంది అన్నారు.కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ సుదీర్ ధన్యవాదాలు తెలిపారు.

# అల్వాల్ సర్కిల్‌లో ఫాదర్ బాలయ్య నగర్ కాలనీ సమస్యలు




**–10 నెలలుగా ప్రజల ఇబ్బందులు..**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, ఆగస్టు 31 మన వార్త** :అల్వాల్ సర్కిల్ పరిధిలోని ఫాదర్ బాలయ్య నగర్ కాలనీ ప్రజలు దాదాపు పది నెలలుగా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీలో ప్రాథమిక వసతుల కొరత, రోడ్ల దుస్థితి, డ్రైనేజీ సమస్యలు, తాగునీటి ఇబ్బందులు స్థానికులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయి.పరిష్కారం కోసం చేసిన విజ్ఞప్తులు వృథా కాలనీవాసులు పలుమార్లు జిహెచ్ఎంసి అధికారులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వాపోతున్నారు. టిసిఎస్‌డిజిటల్ జోన్ ఆనంద్ రావు ప్లాజా, ఫాదర్ బాలయ్య నగర్ పాత అల్వాల్ దగ్గర రాకపోకలు మరింత కష్టతరం కావడంతో ఉద్యోగులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ప్రజల వేదన కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు మరిచిపోయారు. 133 డివిజన్ పూర్తిగా నిర్లక్ష్యం పాలైంది. రోడ్లు గుంతలతో నిండిపోయి వర్షాకాలంలో బురదమయంగా మారుతున్నాయి. ప్రతి వర్షం పడితే మా ఇళ్లు ముంపుకు గురవుతున్నాయి. సమస్యలు చెబితే ఎవరూ పట్టించుకోవడం లేదు అని అన్నారు. విద్యార్థుల ఇబ్బందులు ప్రతిరోజూ రాకపోకల కోసం ఈ రోడ్లపై నడవాల్సిన విద్యార్థులు మా గ్రామాల్లో కూడా ఇలాంటి దుస్థితి చూడలేదు. పది నెలలుగా ఈ రహదారులపై ప్రయాణించడం శిక్షలా మారింది. చదువుకోవడానికి ఇక్కడికి వచ్చేస్తే, బురదలో నడవడం భరించలేని ఇబ్బందిగా ఉంది. జిహెచ్ఎంసి అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి అని విజ్ఞప్తి చేశారు.నీటిమునిగిన రోడ్లు మోటర్లతో తొలగించే వాసులు కాలనీవాసులు మరింత ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రతి వర్షం పడితే రోడ్లు పూర్తిగా నీటితో నిండిపోతాయి. మేమే మోటర్లతో నీటిని తొలగించుకోవాలి. జిహెచ్ఎంసి అధికారులు వస్తామని చెబుతారు కానీ ఎవరూ రారు. తాగునీటి పైపుల కోసం తవ్విన రోడ్లు ఇప్పటికీ అలాగే వదిలేశారు. బురదలో జీవించడం తప్ప మాకు మరో మార్గం లేదు అని వాపోతున్నారు.ప్రజల డిమాండ్ హైలైట్ బాక్స్ జిహెచ్ఎంసి వెంటనే రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలి.తాగునీటి పైపుల పనులను పూర్తిచేయాలి.డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలి.వర్షాకాల ముంపు సమస్యను దృష్టిలో పెట్టుకుని సరైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలి.తక్షణ చర్యలకై విజ్ఞప్తి కాలనీ వాసులు, విద్యార్థులు, ఉద్యోగులు ఏక స్వరంతో.మా సమస్యలు ఎప్పటి వరకు పక్కన పెట్టబడతాయి? జిహెచ్ఎంసి అధికారులు తక్షణమే స్పందించి ప్రజల ఇబ్బందులను పరిష్కరించాలి. ఇలాంటి నిర్లక్ష్యం మేము ఇక భరించలేము అని తీవ్రంగా స్పందించారు.

# వినాయక చవితి అన్నదాన కార్యక్రమంలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 31 మన వార్త** : అల్వాల్ సర్కిల్ పోచమ్మ గుడి వద్ద 133 డివిజన్ పరిధిలో వినాయక చవితి సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 134 డివిజన్ కార్పొరేటర్ విజయశాంతి రెడ్డి, హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు డోలి రమేష్, మహమ్మద్ జావిద్, శోభన్ బాబు, మహేష్ చెలిమెల పాల్గొని భక్తులతో కలిసి వినాయకుని ఆశీస్సులు పొందారు.అదేవిధంగా బస్తీ వాసులు నెహ్రూ, శంకర్, రమేష్, శ్రీరామ్, తదితరులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రజల భాగస్వామ్యంతో వినాయక చవితి సందర్భంగా నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమం స్థానికుల ప్రశంసలు పొందింది.

# రాష్ట్రానికే సిద్దిపేట జిల్లా డీలర్ ఎన్నికలు ఆదర్శం



**–రాష్ట్ర డీలర్ల అభ్యున్నతే నా ధ్యేయం..**

**–నేటి నుండి షాపులు ఓపెన్..**

**–రాష్ట్ర నాయకులు నాయికోటి రాజు..**

**సిద్దిపేట జిల్లా 31 మన వార్త ప్రతినిధి** రాష్ట్ర రేషన్ డీలర్ల అభ్యున్నతి కోసం అనునిత్యం శ్రమిస్తానని రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయి కోటిరాజు అన్నారు. ఆదివారం సిద్దిపేట పట్టణంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జిల్లా నూతన కమిటీ అభినందన సభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికే ఆదర్శంగా సిద్దిపేట జిల్లా ఎన్నికలు నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. జిల్లా, రాష్ట్రంలో రేషన్ డీలర్ల ఏక నాయకత్వం ఉంటే సమస్యలు సత్వరమే పరిష్కారం అవుతాయన్నారు. రాష్ట్రంలో ఉన్న 17 వేల200 మంది రేషన్ డీలర్ కుటుంబాలను సమస్యల నుండి కాపాడుకునే బాధ్యత రాష్ట్ర నాయకత్వానికి ఉందన్నారు. రాష్ట్ర డీలర్లు సమిష్టిగా కలిసి ఉండి సమస్యల పరిష్కరిం చేసుకునేందుకు ముందుకు రావాలన్నారు. సిద్దిపేట జిల్లాలో ఏక నాయకత్వం ఏర్పాటై రేషన్ డీలర్ రా అభ్యున్నతికి కట్టుబడి ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో రేషన్ డీలర్ల సమస్యలపై పోరాడే జిల్లా బాడీకి అండదండగా ఉండి రేషన్ డీలర్లు ముందుకు సాగాలన్నారు. ఐఏఎస్ ఆఫీసర్ తరహాలో జిల్లా పాలన ఎలాగైతే నడుస్తుందో, మండల రేషన్ డీలర్ ఆధ్వర్యంలో మండల పాలన అలనే నడుస్తుందని గుర్తు చేశారు. రేషన్ డీలర్ అంటేనే ఒక వ్యక్తి కాదు, కొన్ని శక్తుల సమూహంగా పనిచేస్తాడన్నారు. కరోనా సమయంలో ప్రజలకు సేవలు అందించిన ఘనత రేషన్ డీలర్లకు దక్కుతుందన్నారు. అలాంటి సమయంలో ప్రభుత్వం రేషన్ డీలర్ల కమిషన్ నేరుగా డీసీఎస్ఓ ఆఫీస్ నుంచి డీలర్ అకౌంట్లోకి వేయాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. అంతేకాకుండా రేషన్ డీలర్లు అనుకొని పరిస్థితుల్లో మృత్యువాత పడితే వారి కుటుంబానికి భరోసగా ప్రభుత్వం వెంటనే రూ. 10 లక్షల ఇన్సూరెన్స్ అమలయ్యే విధంగా చూడాలన్నారు. అనంతరం సిద్దిపేట జిల్లా నూతన అధ్యక్షులుగా వంగరి నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా శబనా తాబుసం అజీజ్, జిల్లా కోశాధికారిగా జూలూరి నాగభూషణం,ఉపాధ్యక్షులు పాక రమేష్,బొజ్జ నరేందర్, లను ఆయన శాలువాతో సన్మానించారు. జిల్లా కార్యవర్గం తరపున రాష్ట్ర నాయకులు నాయికోటి రాజుకు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వంగరి నాగరాజు మాట్లాడుతూ జిల్లా రేషన్ డీలర్ల సమస్యలపై నిరంతరం జిల్లా కార్యవర్గం పనిచేస్తుందని తెలిపారు. రాబోయే రోజుల్లో రేషన్ డీలర్ల కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సంజీవరెడ్డి, కుమార్, మురళి, దొమ్మాటి రవీందర్, పలు జిల్లాల నాయకులు, మండల అధ్యక్ష కార్యదర్శులు రేషన్ డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్గిరిలో తెలంగాణ వైదిక బ్రాహ్మణ సంఘానికి స్థలాన్ని కేటాయించాలి



**–మల్కాజ్గిరిలో తెలంగాణ వైదిక బ్రాహ్మణ సంఘానికి స్థలాన్ని కేటాయించాలి...**

**–ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 31 మన వార్త** :మల్కాజ్గిరి శాసనసభ నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, ఇండస్ట్రీస్,కామర్స్ శాఖల మంత్రివర్యులు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి శ్రీధర్ బాబుని అసెంబ్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్కాజ్గిరి నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులు, భూకేటాయింపులు, ప్రజావసరాలను మంత్రివర్యుల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా మల్కాజ్గిరిలోని తెలంగాణ వైదిక బ్రాహ్మణ సంఘానికి స్థలం కేటాయించాలనే అంశాన్ని ప్రాధాన్యంగా ప్రస్తావించారు.బ్రాహ్మణ కమ్యూనిటీకి అవసరం ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.మల్కాజ్గిరిలో బ్రాహ్మణ కుటుంబాలు అధికంగా నివసిస్తున్నాయని,వివాహాలు, కర్మకాండలు, సామాజిక కార్యక్రమాల కోసం ప్రత్యేక భవనం అవసరమని,పేద బ్రాహ్మణులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని,ఒకే స్థలంలో వీరి అవసరాలను తీర్చే సదుపాయం కల్పించాలని అభిప్రాయపడ్డారు.వినతిపత్రం సానుకూల స్పందన ఈ అంశాలపై వినతిపత్రాన్ని మంత్రి శ్రీధర్ బాబుకి అందజేసిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మల్కాజ్గిరి ప్రజల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని తగిన చర్యలు తీసుకోవాలి అని అభ్యర్థించారు. దీనిపై మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించి వెంటనే మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్‌కి అవసరమైన ఆదేశాలు జారీ చేశారు అని తెలిపారు.

# అల్వాల్ ఫాదర్ బాలయ్య నగర్‌లో పార్క్ భూమి వివాదం




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 31 మన వార్త** :అల్వాల్ సర్కిల్ పరిధిలోని ఫాదర్ బాలయ్య నగర్ కాలనీలో పార్క్ భూమి ఆక్రమణపై వివాదం ముదురుతోంది. కాలనీ ప్రజలు దీనిపై ఆందోళన వ్యక్తం చేస్తూ, భూమిని తిరిగి తమకు అప్పగించాలని పట్టుదలగా డిమాండ్ చేస్తున్నారు. ఫాదర్ బాలయ్య నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 1991 తరఫున జిల్లా కలెక్టర్ మెడ్చల్ మల్కాజ్గిరి, జిహెచ్ఎంసి అల్వాల్ సర్కిల్ అసిస్టెంట్ కమిషనర్‌లకు పిటిషన్లు సమర్పించారు. 1982లో ఆమోదం పొందిన లేఅవుట్ ప్రకారం ఫేజ్ 1లోని 166 ప్లాట్లు, 550 పైగా ఇళ్లకు ఒక్కటే పార్క్ స్థలం కేటాయించబడింది.అయితే ఆ భూమిని జిహెచ్ఎంసి, రెవెన్యూ అధికారులు శుభ్రపరచి ప్రభుత్వ కార్యాలయాల కోసం ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.ఇప్పటికే పిల్లలు రోడ్లపై ఆడుతుండగా, పెద్దవారు, సీనియర్ సిటిజన్లు వాకింగ్ ట్రాక్ లేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.కాలనీ డిమాండ్లు జిహెచ్ఎంసి అల్వాల్ చేపడుతున్న పనులను తక్షణం నిలిపివేయాలి.భూమిని మళ్లీ కాలనీ ప్రజలకు అప్పగించి, పార్క్, ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్ అభివృద్ధి చేయాలి. గతంలో ఫిర్యాదులు 2011 జిహెచ్ఎంసి కమిషనర్‌కు ఫిర్యాదు 2011 అనధికార నిర్మాణంపై ఫిర్యాదు. 2011డిప్యూటీ కమిషనర్‌కు లేఖలు, ఫాలోఅప్ ఫిర్యాదులు నివాసితుల విజ్ఞప్తి మాకు న్యాయం చేయాలి. పార్క్ భూమి మా కాలనీకి చెందింది. దీన్ని మళ్లీ తిరిగి ఇవ్వాలి" అంటూ ప్రజలు కలెక్టర్, జిహెచ్ఎంసి అధికారుల తక్షణ జోక్యాన్ని కోరుతున్నారు.

# వినాయక చవితి అన్నదాన కార్యక్రమంలో శాంతి శ్రీనివాస్ రెడ్డి




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 31 మన వార్త** :అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చ బొల్లారం పోచమ్మ గుడి వద్ద 133 డివిజన్‌లో వినాయక చవితి సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 134 డివిజన్ కార్పొరేటర్ విజయశాంతి హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు డోలి రమేష్, మహమ్మద్ జావిద్, శోభన్ బాబు, మహేష్ చెలిమెల పాల్గొని, భక్తులతో కలిసి వినాయకుని ఆశీస్సులు పొందారు.అదేవిధంగా బస్తీ వాసులు నెహ్రూ, శంకర్, రమేష్, శ్రీరామ్, బండు తదితరులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రజల భాగస్వామ్యంతో జరిగిన ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# రాహుల్ గాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం



**గంభీరావుపేట ఆగస్టు 31 మన వార్త ప్రతినిధి** గంబీరావుపేట మండల కేంద్రములో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో నిన్న కొంత మంది బిజెపి నాయకులు రాహుల్ గాంధీ చిత్రపటాన్ని దహనం చేసిన కార్యక్రమానికి నిరసనగా ఈరోజు గంభీరావుపేట మండల కేంద్రంలో రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి హాజరైనారు, సందర్భంగా మీడియాతో వారు మాట్లాడుతు మా నాయకులు రాహుల్ గాంధీ ఓట్ చోర్ గద్దె చోర్ అనే నినాదంతో రాహుల్ గాంధీ బీహార్ లో పెద్ద ఎత్తున దేశ ప్రజల సహకారంతో యాత్ర చేపడుతుంటే ఆ యాత్రకు బ్రహ్మరథం పడుతూ యావత్ దేశం రాహుల్ గాంధీ బాటలో నడుస్తుంది అని వీరిని ఎలా అయినా ఆపాలి అని కుట్ర పన్ని మా నాయకుడు అనని మాటలను అన్నాడు అంటూ సోషల్ మీడియాలో ఫేక్ వీడియోలు పెడుతూ వాట్సఅప్ యూనివర్సిటీ బ్యాచ్ శునకానందం పొందుతున్నారు అన్నారు,రైతన్నలు మీరు కూడా ఆలోచించండి మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కేవలం వ్యవసాయంపైనే లక్ష కోట్ల వరకు ఖర్చుపెట్టిన ఏకైక ప్రభుత్వం మనదే అన్నారు పండించే ప్రతి ఎకరాకు రైతు భరోసా కావచ్చు రెండు లక్షల వరకు ఏకకాలంలో రుణాలు మాఫీ కావచ్చు మరియు ఇతర సబ్సిడీ ల ద్వారా వ్యవసాయ పనిముట్లు కావచ్చు రైతు బీమా కావచ్చు ప్రతిదీ మన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అందిస్తూ రైతులను కడుపులో పెట్టి చూసుకుంటుంది అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డైరెక్టర్ ప్రభాకర్ పార్ట్స్ డైరెక్టర్ అంజిరెడ్డి పార్టీ సోషల్ మీడియా శంకర్ పార్టీ సీనియర్ నాయకులు ప్రతాపరెడ్డి లక్ష్మీనారాయణ గౌడ్ వెంకన్న మల్లయ్య ప్రవీణ్ రాజు గౌడ్ నరసింహులు నాంపల్లి కుమార్ గణేష్ రాజిరెడ్డి ప్రవీణ్ ప్రసాద్ మహేష్ తొ పాటు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# గణనాధుని దర్శించుకున్న డాక్టర్ నర్ల సురేష్



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 31 మన వార్త** :మచ్చ బొల్లారం ప్రాంతంలో వినాయక చవితి సందడి కొనసాగుతోంది. ఏ గల్లీలో చూసినా వినాయక మండపాలు, భక్తుల తాకిడి కనిపిస్తోంది. ప్రతి మండపంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు, అన్నప్రసాదాల వితరణతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ సందర్భంలో సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ గ్రహీత, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు డాక్టర్ నర్ల సురేష్ గణనాధుని దర్శించుకున్నారు.నర్ల సురేష్ మాట్లాడుతూ.పార్వతి నందనుడైన గణేశుడు ప్రకృతి ప్రియుడు, ప్రకృతికి ఆది నాయకుడు. వర్షాకాలంలో వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్న సమయంలో వినాయక చవితి పండుగ రావడం ఒక ప్రత్యేకత. పిల్లలు పెద్దలు ఉత్సాహంగా, ఐక్యమత్యంతో చేసుకునే పండుగ ఇది. ప్రజల్లో ఆధ్యాత్మికత పెరిగితే ధర్మం వైపు జీవితం సాగుతుంది. సమాజం సస్యశ్యామలంగా విరాజిల్లుతుంది. తక్కువ ఆడంబరాలతో ఎక్కువ భక్తితో చేసే పూజలు స్వామికి అత్యంత ప్రీతికరమైనవి అని అన్నారు.ఈ కార్యక్రమంలో బొబ్బిలి మధుసూదన్ రెడ్డి, దప్పు రాజు, రామ్, జితేందర్, వెంకటేష్, శ్రవణ్, నర్సింగ్, రవి, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు కూడా గణనాధుని ఆశీస్సులు పొందారు.

# మేకల మందపై కుక్కల దాడి...



**జగిత్యాల జిల్లా: ఆగస్ట్ 31 మన వార్త ప్రతినిధి** బుగ్గరాం మండలం సిరికొండ గ్రామంలో లో వీధి కుక్కలు రెచ్చిపోయి.చిన్న పిల్లలను కరువడం, మేకల మందపై దాడి చేయడం వంటి సంఘటనలతో ప్రజలు భయాందోళనలకు గురైతున్నారు నక్క కొమురయ్య మేకలు మేపుకుని ఎప్పటిలాగే తన దొడ్డిలోకి పంపినాడు రాత్రి మేకల మందపై ఒక్కసారి కుక్కలు దాడి చేయడంతో 13 మేకలు దొడ్డిలోనే అక్కడిక్కడే మృతి చెందడంతో భాధితుడు కొమురయ్య కన్నీటి పర్యంతమయ్యాడు.ఇట్టి విషయాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ కు స్థానికులు తెలియజేయడంతో ఆదివారం సంఘటన స్థలానికి వెళ్లి కొమురయ్యను ఓదార్చారు.తక్షణ సహాయంగా భాధితుడికి ?10 వేలు ఆర్థిక సాయం అందించిన వేముల సుభాష్ ఈ సంఘటనను రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి ఫోన్ ద్వారా తెలియచేయడం జరిగింది స్పందించిన మంత్రి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ తో మాట్లాడి కొమురయ్యకు ఆర్థిక సాయం అందేలా చూస్తానని భరోసా ఇచ్చారు.వేముల సుభాష్ తో పాటు కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నర్సాగౌడ్,మాజీ సర్పంచులు తాండ్ర అశోక్ రావు,సత్యనారాయణ రావు,గాలిపెల్లి రాయమల్లు , గ్రామ శాఖ అధ్యక్షులు కుంట మహేష్,గజ్జెల విజయ్,యాదవ సంఘం అధ్యక్షులు కాసాడి శేఖర్,బలమూరి సురేందర్ రావు,నక్క సత్తయ్య,చిన్నయ్య,మహేష్ తదితరులు కొమురయ్యను పరామర్శించి దాడి ఘటన వివరాలు తెలుసుకున్నారు.

# గణనాధుని ఆశీస్సులు పొందిన కార్పొరేటర్ జేతేందర్ నాథ్



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 31 మన వార్త :** వినాయక చవితి సందర్భంగా అల్వాల్ సర్కిల్ 133 డివిజన్ కార్పొరేటర్ శ్రీ రాజ్ జేతేందర్ నాథ్ వివిధ కాలనీల్లో ఏర్పాటు చేసిన గణేశ మండపాలను సందర్శించి, విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మచ్చ బొల్లారం, ధర్మారెడ్డి కాలనీ, రాయల్ ఎంక్లేవ్, సాయి సూర్య కాలనీ, విజయ విహార్, రైల్వే ఎంప్లాయిస్ కాలనీ, రాక్‌లాండ్ కాలనీలు తదితర ప్రాంతాల్లోని మండపాలను దర్శించారు.కాలనీ అసోసియేషన్ సభ్యులు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని గణనాధునికి పూజలు చేశారు. భక్తి, ఉత్సాహం, ఐకమత్యంతో వినాయక నవరాత్రులు సాగుతున్నాయి.ఈ సందర్భంగా కార్పొరేటర్ జేతేందర్ నాథ్ మాట్లాడుతూ.ప్రతి ఇంటికి, ప్రతి కుటుంబానికి గణనాధుడు శాంతి, ఆనందం, ఐశ్వర్యం ప్రసాదించాలని మనసారా కోరుకుంటున్నాను అని ఆకాంక్షించారు.

# యూరియా కోసం బారులు తీరిన రైతులు



**నార్సింగి ఆగష్టు 31(మన వార్తా ప్రతినిధి)** నార్సింగి పట్టణ కేంద్రంలో ఆదివారం ఉదయం 4 గం నుంచి ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం తో పాటు మరో ఎరువుల దుకాణం వద్ద యూరియా కోసం రైతులు బారులు తీరారు. ఒక పక్క మగవారు లైన్ లో నిలబడితే, మరో పక్క ఆడవారు నిలుచున్నారు. పంటలు వేసి ఎరువులు వేయక మడులు ఎర్రబడుతున్నాయని, సరైన సమయం లో యూరియా వేయకపోతే పంట నష్ట పోతామని రైతుల ఆవేదన చెందుతున్నారు. అన్ని పనులు వదులుకుని యూరియా కోసం లైన్లో నిలబడాల్సి వస్తుందని, ఆడ వారు సైతం ఇంటి పని వంట పని వదిలి పడిగాపులు పడాల్సిన దుస్థితి వచ్చిందని బాధను వ్యక్తం చేశారు. తమ జీవన ఆధారం వ్యవసాయమే అని, వేసిన పంట సరిగ్గా పండక పోతే తమ బతుకులు ఆగం అవుతాయని, ఏమి తిని బతకాలని ఆందోళన వ్యక్తం చేశారు. గంటల కొద్దీ నిలుచున్నా యూరియా సంచి దొరుకుతుంది అన్న నమ్మకం లేదని, అందరికీ సరిపడ ఎరువులను ఆలస్యం చేయకుండా సరఫరా చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఇతర మండలాలలో లాగా ఇక్కడ కూడా వ్యవసాయ శాఖ అధికారులు ఎరువుల సరఫరా పర్యవేక్షణ చేయాలని, ఇక్కడ యూరియా లోడ్ వచ్చిందన్న విషయం తేలుకుని ఇతర మండలాల నుంచి కూడా రైతులు వచ్చి యూరియా తీసుకుని వెళుతున్నారని రైతులు ఆరోపించారు. రెండు దుకాణాలలో వచ్చిన ఒక్కో లోడ్ యూరియా రైతులు అందరికీ సరిపోక గంటల కొద్దీ ఆశ తో నిలుచున్న కొంత మంది రైతులు వట్టి చేతులతో వెనుదిరిగారు. యూరియా కోసం ఆవేదనతో బారులు తీరిన రైతులతో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు, మాజీ వైస్ ఎంపీటీసీ మల్లేష్ గౌడ్ లు మాట్లాడి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర విభజన నుంచి పది సంవత్సరాలు పాలించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ హయాంలో ఎన్నడూ యూరియా కొరత ఏర్పడ లేదని అన్నారు. కేసీఆర్ ముందు చూపు తో సమయాని కంటే ముందే ఎరువులను పంపిణీ చేసేవారని, ఎన్నడూ రైతులకు ఇబ్బందులు కలగకుండా చూసుకున్న ఘనుడని కొనియాడారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ రైతుల కు కనీస అవసరమైన ఎరువులను సైతం సమయానికి అందివ్వలేక పోతుందని ఎద్దేవా చేసారు.కేసీఆర్ రైతులను రాజును చేస్తే రేవంత్ రెడ్డి రైతుల బతుకులు ఆగం చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే అందరికీ సరిపడ ఎరువులను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఎరువుల కొరత పై ఇంచార్జి మండల వ్యవసాయ అధికారి హరి ప్రసాద్ ను వివరణ కోరగా మండలంలో ఎరువుల కొరత లేదని స్పష్టం చేశారు. మండలంలో మొత్తం 5747 ఎకరాలలో పంట సాగు జరుగుతుందని, పంట సమయం పూర్తి అయ్యే వరకు మండల రైతులకు 633 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం అవుతుందని అన్నారు. ఆదివారం వరకు మండలానికి 381 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా జరిగిందని, మరో 252 మె. ట యూరియా అవసరం అవుతుందని అన్నారు. అవసరమైన సెప్టెంబర్ నెల కోటా యూరియా కూడా నిరంతరాయంగా పంపిణీ జరుగుతుందని, రైతులు ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు. యూరియా వాడకం కోసం ఇంకా సమయం ఉందని, రైతులు ప్రస్తుతానికి అవసరమైన మేర మాత్రమే కొనుగోలు చేయాలని అన్నారు. యూరియా అందుతుందొ లేదో అని ఆందోళన పడి తదుపరి అవసరం కోసం కూడా ఇప్పుడే కొని పెట్టుకోవాల్సిన అవసరం లేదని, అలా చేస్తే ప్రస్తుతానికి అవసరమున్న రైతులు ఇబ్బందులు పడతారని, రైతులు సంయమనం పాటించాలని కోరారు.

## రామాలయం మందిర నిర్మాణం కు జగిత్యాల జిల్లా మన వార్త ప్రతినిధి తోవిటి వెంకటస్వామి దంపతుల విరాళం



**జగిత్యాల జిల్లా ఆగస్ట్ 31,మన వార్త** జగిత్యాల జిల్లా: బుగ్గరాం మండలం సిరికొండ గ్రామంలో రామాలయ మందిరానికి నుతనంగా నిర్మాణం చేస్తున్న రామాలయ మందిరం నిర్మాణం కోసం ఆదివారం సిరికొండ గ్రామానికి చెందిన ప్రెస్ రిపోర్టర్ తోవిటి వెంకటస్వామి వనిత దంపతులు. తల్లి రత్నాలు 25 వేల 116 లు అలయనిర్మాణ కమిటీ సభ్యులకు అందచేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎంపీటీసీలు ఆలయ సభ్యులు కొండపలుకుల అంజిత్ రావు ,గాలిపెల్లి రాయమల్లు ,చెనమళ్ళ ప్రవీణ్ , పుట్టపాక వెంకట్ , పంచిత ధర్మరాజు ,డాక్టర్ బాబురావు సురేందర్ సంపత్ రావు ,సాయి తదితరులు పాల్గొన్నారు.

## సాయి నగర్ కాలనీలో వినాయకునికి ప్రత్యేక పూజలు చేసిన కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ,ఆగస్టు 31 మన వార్త :** అల్వాల్ సర్కిల్ పరిధిలోని కనాజిగూడ సాయి నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద, కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ భక్తిశ్రద్ధలతో గణనాధుని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు ప్రేమ్ కుమార్, సురేష్, వీరా రెడ్డి, శ్రీనివాస్, కమ్లేష్ తదితరులు పాల్గొని వినాయకునికి పూజలు చేసి, అన్నప్రసాదం స్వీకరించారు.వినాయక చవితి పర్వదినాన్ని కాలనీ వాసులు ఘనంగా జరుపుకుంటూ, ప్రతి ఒక్కరి ఇళ్లలో శాంతి, ఆనందం, ఐశ్వర్యం కలగాలని గణనాధుని ఆశీర్వాదాలు కోరుకున్నారు.

# నేడు విద్యుత్తు అంతరాయం..




**-మండలంలో 132 కె.వి. సబ్ స్టేషన్లో అత్యవసర మరమ్మత్తులు..**

**ఇల్లంతకుంట ఆగస్టు,31 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండల కేంద్రంలోని 132 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ లో టీజీ-ట్రాన్స్కో వారి అంతర్గత పనులు,మరియు అత్యవసర మరమ్మత్తులు ఉన్నందున నేడు సోమవారం (తేదీ :01-09-2025) మధ్యాహ్నం 12:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు విద్యుత్తు అంతరాయం ఉన్నదని సెస్ ఏఈ నగేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఏఈ తెలిపిన వివరాల ప్రకారం ఇల్లంతకుంట 132 కె. వి. సబ్ స్టేషన్ పరిధిలోని 33 కె.వి.సబ్-స్టేషన్ల క్రింద ఉన్న అన్ని గ్రామాలు ఇల్లంతకుంట,సోమవారంపేట,అనంతగిరి,పెద్దలింగాపురం,చీర్లవంచ,రాంచంద్రపూర్,రహీంకణపేట,కందికట్కూర్ సబ్-స్టేషన్ల క్రింది అన్ని గ్రామాలకు విద్యుత్ అంతరాయం రేపు మధ్యాహ్నం 12:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు ఉంటుంది.కావున మండలంలోని అన్ని గ్రామాల గౌరవ విద్యుత్ వినియోగదారులు సహకరించగలరు అని పేర్కొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ నిర్ణయంపై హర్షం..



**ఇల్లంతకుంట,ఆగస్టు 31 (మన వార్త ప్రతినిధి):** అసెంబ్లీలో రిజర్వేషన్లపై ఉన్న కాప్ ఎత్తివేస్తూ,స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును ఆమోదించినందుకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే,లోక్‌సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌తో పాటు రాష్ట్ర మంత్రివర్గానికి బిసి సమాజం తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామని మానకొండూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,"చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయం.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువ సంఖ్యలో జెడ్పీ చైర్మన్,ఎంపీపీ స్థానాలు బీసీలకు దక్కే అవకాశముంది..అని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కరీంనగర్ డెయిరీ పాడి రైతులకు నగదు ప్రోత్సాహకం..



**–పాడి రైతుల సంక్షేమానికి కరీంనగర్ డెయిరీ కృషి..**
**ఇల్లంతకుంట ఆగస్టు,31 (మన వార్త ప్రతిని):**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం బీసీయూ పరిధిలోని గ్రామాలకు చెందిన కరీంనగర్ డెయిరీ పాడి రైతులకు డెయిరీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా ఆదివారం నగదు ప్రోత్సాహకం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అగ్రహారం మేనేజర్ జి.రవీందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాడి రైతుల అభ్యున్నతి కోసం కరీంనగర్ డెయిరీ పలు సంక్షేమ పథకాలు అందిస్తుందని దానిలో భాగంగా మేలు రకమైన సంకరజాతి పశువుల నుండి వచ్చిన సార్టడ్ సెమన్ ద్వారా పుట్టిన ఆడ దూడలకు 135 మంది రైతులకు ఒక్క పాడి రైతుకి 50 కిలోల దూడల దాన,500 చొప్పున వివిధ గ్రామాలకు చెందిన పాడి రైతులకు 67,500 రూపాయలు నగదు అలాగే పాడి రైతు భరోసా స్కీంలో చేరిన పిల్లలకు స్కాలర్ షిప్ 29 మంది విద్యార్థులకు గాను ఒక్కరికి 800 రూపాయల చొప్పున 23,200 రూపాయలు,బహువార్షిక పశుగ్రాసం సాగు చేసుకున్న 36 మంది పాడి రైతులకు 61500 పారితోషకం అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.సి.సి అసిస్టెంట్ మేనేజర్ రాజిరెడ్డి,రూట్ సూపర్వైజర్లు సి. హెచ్ వెంకట్ రాంరెడ్డి,కత్తి బాలయ్య,గుర్రం సతీష్ రెడ్డి,వెటర్నరీ అసిస్టెంట్లు ఎం.డి ఆరిఫ్,ఎం.వంశి,బి.సి.యు ఇల్లంతకుంట పరిది లోని వివిధ గ్రామాల అధ్యక్షులు,పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ ఒడిలోకి గణనాథుని చేర్చిన చిన్నారులు




**బోయినిపెల్లి, ఆగష్టు 31(మన వార్త )**
వినాయక చవితి.... ఈ పండగ అంటే పిల్లలకు ఎంతో మక్కువ. ఈ పండగ వచ్చిందంటే చాలు ఎదో ఒక్కరోజైనా పిల్లలు స్కూల్ కు డుమ్మా కొట్టి బొజ్జ గణపయ్య ప్రతిమ తయారీ, అలంకారం, పత్రి పూజ, నైవేద్యాలు ఇలా ఎదో ఓక కార్యక్రమం లో పాల్గొందాం అనుకుంటారు. పిల్లలు ఇలాంటి దైవ కార్యక్రమాల నుండి ఎన్నో విషయాలు నేర్చుకుంటారు. విషయానికోస్తే....బోయిన్ పెల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో గణేశ్ నవరాత్రి ఉత్సవ వేడుకల్లో భాగంగా ఐదవ రోజు చిన్నారులు ప్రతిష్టించిన గణేష్ నిమజ్జనం జరిగింది. పిల్లలు ఆనందోత్సాహాలతో భక్తి పాటలు, నృత్యాలతో ఊరేగించారు. చిన్నారులు ఈ వేడుకలో ఉత్సాహంగా పాల్గొని గణేషుడిని గ్రామ చెరువులో నిమజ్జనం చేశారు.

## మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గణేష్ మండపాల సందర్శన



**వేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 31 మన వార్త** మల్కాజ్గిరి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చ బొల్లారం, అల్వాల్, వెంకటాపురం డివిజన్లలో ఏర్పాటు చేసిన పలు గణేష్ మండపాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజల్లో పాల్గొని, గణనాధుని ఆశీర్వాదాలను కోరుకున్నారు. అనంతరం గణేష్ నిమజ్జనం కార్యక్రమంలోనూ పాల్గొని రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సబిత అనిల్ కిషోర్ గౌడ్, శాంతి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, జెఏసి వెంకన్న, డోలి రమేష్, లక్ష్మణ్ యాదవ్, హేమంత్ పటేల్, శ్రీనివాసులు, ఢిల్లీ పరమేష్, శరణగిరి, అరవింద్, ప్రభాకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక యువత సంఘాలు, మండప నిర్వాహకులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. యువతలోని ఉత్సాహం అభినందనీయం. అందరి సమష్టి సహకారంతోనే సమాజం అభివృద్ధి చెందుతుంది. ప్రజల శ్రేయస్సు కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తాను" అని తెలిపారు.

## టీజేఎంయు జిల్లా అధ్యక్షుడిగా మరోసారి కురిమెల్ల శంకర్



**–భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 31 (మనవార్త ప్రతినిధి)**
**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 30**
జర్నలిస్టుల సంక్షేమం, సమస్యల పరిష్కారానికి అంకితభావంతో కృషి చేస్తున్న నాయకుడిగా పేరు పొందిన కురిమెల్ల శంకర్ మరోసారి తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. రెండోసారి ఈ పదవి చేపట్టిన శంకర్‌కు సహచర జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. గత పదవీకాలంలో జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, న్యాయ సహాయం, వృత్తిపరమైన శిక్షణా శిబిరాలు నిర్వహణలో ఆయన చూపిన చొరవ విశేషమని జర్నలిస్టులు గుర్తుచేశారు. ఈ సందర్భంగా టీజేఎంయు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కుల ఫాల్గుణ మాట్లాడుతూ "జర్నలిస్టుల సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి కృషి చేసే వ్యక్తి శంకర్. ఆయన మరోసారి అధ్యక్షుడిగా ఎన్నిక కావడం యూనియన్ బలోపేతానికి దోహదం చేస్తుంది" అని అన్నారు. జర్నలిస్టుల కోసం శిక్షణా కార్యక్రమాలు, సంక్షేమ చర్యలు చేపట్టేందుకు శంకర్ ముందుండే అవకాశముందని జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు నమ్మకం వ్యక్తం చేస్తున్నారు.

## గణనాథుల పూజలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు,న్యాయవాది కావలి గోవిందు దంపతులు



**పెబ్బేరు. ఆగస్టు 31 (మన వార్త ప్రతినిధి)** పెబ్బేరు మండలం. శాఖాపూర్ గ్రామంలోని వినాయక విగ్రహాల వద్ద ఆదివారం నిర్వహించిన ప్రత్యేక పూజలలో కాంగ్రెస్ నాయకుడు న్యాయవాది కల్పన కావలి గోవిందునాయుడు దంపతులు పాల్గొన్నారు. వినాయక మండపాల వద్దకు చేరుకున్న ఆ దంపతులకు విగ్రహ కమిటీ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు, దంపతులకు శాలలతో సన్మానం చేశారు. పూజా కార్యక్రమంలో విగ్రదాత అయిన కావలి గోవిందుదంపతులకు విగ్ర కమిటీ ప్రతినిధులుగణనాథుని చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా న్యాయవాది కావలి గోవింద్ మాట్లాడుతూ కులాలు,మతాలకు అతీతంగా సోదరా భావంతో వినాయక ఉత్సాహాలు నిర్వహించుకోవడం భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శమన్నారు. శాఖపూర్ గ్రామంలో విగ్ర కమిటీ ప్రతినిధులు గణనాధుని చిత్రపటాన్ని కావలి గోవిందుదంపతులకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు. ప్రజలు పాల్గొన్నారు

## జూలూరుపాడు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడిగా చాపలమడుగు రామ్మూర్తి



**–చాపలమడుగు రామ్మూర్తి ఏకగ్రీవ ఎన్నిక గుమ్మడి మహేష్ శుభాకాంక్షలు...**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 31 (మనవార్త ప్రతినిధి):**
జూలూరుపాడు మండలంలో బిఆర్ఎస్ పార్టీ నూతన మండల అధ్యక్షుడిగా చాపలమడుగు రామ్మూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జూలూరుపాడు ఏవిఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరై రామ్మూర్తికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాల స్టాఫ్ రిపోర్టర్ గుమ్మడి మహేష్ ప్రత్యేకంగా హాజరై నూతన అధ్యక్షుడికి పూలమాల వేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు చేరువగా పనిచేస్తూ పార్టీని మరింత బలోపేతం చేస్తానని రామ్మూర్తి సంకల్పం వ్యక్తం చేశారు.

## రాజన్న ఆలయ నూతన ఈవోను సన్మానించిన జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు....



**వేములవాడ ఆగస్టు -31 ( మనం వార్త ప్రతినిధి)** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం నూతన కార్యనిర్వహణాధికారిగా ఎల్ రమాదేవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బుస్సా దశరథం వారి కమిటీ ఆధ్వర్యంలో ఈఓ రమాదేవిని ఘనంగా శాలువా తో సన్మానించి మెమొంటో అందజేశారు. గతం లో రమాదేవి రాజన్న ఆలయ ఈవోగా పనిచేసినపుడు వైశ్య సంఘం వారితో ఎంతో మమేకంగా మెదిలారని, శివరాత్రి సందర్భంలో అన్నదాన కార్యక్రమానికి వారు ఎన్నో రకాలుగా సహకరించారని వారు అన్నారు. వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏ కార్యక్రమాలు చేసిన తమ సహకారం ఉండాలని వారు ఈఓ ను కోరారు, ఈ కార్యక్రమం లో రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బుస్సా దశరథం, కోశాధికారి చీకోటి నాగరాజు, జిల్లా గౌరవ అధ్యక్షుడు చీకోటి శ్రీహరి, జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి రవీందర్, ప్రముఖ వ్యాపారవేత్తలు నగుబోతు రవీందర్, నల్ల ప్రభాకర్ మరియు వైశ్య సంఘం నాయకులు దైత కుమార్, కటుకం శంకర్,దైత సతీష్, జిల్లా ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు దైత శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎంపీపీ..



**ఇల్లంతకుంట ఆగస్టు 31 (మన వార్త ప్రతినిధి):**
ఇల్లంతకుంట మండల కేంద్రంలోని హనుమాన్ నగర్ లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ఇల్లంతకుంట మాజీ ఎంపీపీ వుట్కూరి వెంకట రమణారెడ్డి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శాలువాతో ఘనంగా ఎంపీపీ సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి సంజీవ్,నాయకులు చిట్టి ప్రదీప్ రెడ్డి,తిప్పారపు రమేష్,నాగరాజు,బండారి దేవయ్య,మామిడి శ్రీనివాస్,మొగిలి బాబు,అజయ్,గొడుగు హరికుమార్,దయ్యాల రామకృష్ణ,బొల్లం శ్రీనివాస్,చంద్రం నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా శ్రవణ్ రెడ్డి



**గజ్వేల్ ఆగస్టు 31 మన వార్త ప్రతినిధి**
తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ గజ్వేల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ – కో ఆర్డినేటర్ గా నూతనంగా నియమించబడిన మర్కూక్ మండల్ మర్కూక్ గ్రామానికి చెందిన శ్రవణ్ కుమార్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నియమించింది.. శ్రవణ్ రెడ్డిపై నమ్మకం ఉంచి గజ్వేల్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ గా నియమించిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి,నేషనల్ సోషల్ మీడియా ఇంచార్జ్ మను జైన్,రాష్ట్ర యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ వంగా లక్ష్మీకాంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియచేసారు.. మీరు నాపై ఉంచిన నమ్మకాన్ని తప్పకుండా నిలబెట్టుకుంటా అని శ్రవణ్ రెడ్డి తెలిపారు

## బాధితుడికి సెల్ ఫోన్ అందజేసిన కుక్కునూరు పల్లి పోలీసులు



**గజ్వేల్ ఆగస్టు 31 మన వార్త ప్రతినిధి**
పోలీసులు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి బాధితునికి సెల్ ఫోన్ ఆదివారం అందజేశారు స్థానిక ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ చెందిన మల్లేశం సిద్దిపేట్ షాహెడ్ బాబా గత నెల క్రితం సెల్ ఫోన్లు పోగొట్టుకున్నారు దీంతో బాధితులు కుక్కునూరు పల్లి పోలీసులు ఫిర్యాదు చేయగా ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ సాంకేతిక విభాగంకి చెందిన కానిస్టేబుల్ రాజేష్ సిఈఐఆర్ సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్ లో సెల్ ఫోన్ వివరాలు నమోదు చేసి బ్లాక్ చేశారు. పోయిన ఫోను స్వాధీన పరచుకున్న తర్వాత బాధితున్ని కుక్కునూరు పల్లి పోలీస్ స్టేషన్ కి పిలిపించి ఏ ఎస్ ఐ జగదీశ్వర్ సెల్ ఫోను అందజేశారు ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే వెంటనే ఫోన్, ఇతర వివరాలు సిఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేయాలని సూచించారు. అనంతరం ఫోన్ బాధితుడు పోలీస్ లను అభినందించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# సీ-ఈఐ ఆర్ టెక్నాలజీతో రికవరీ



**గజ్వేల్ ఆగస్ట్ 31, మన వార్త ప్రతినిధి**
గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత కొన్ని రోజుల నుండి పడిపోయిన, దొంగలించబడిన (16) ఫోన్లను టెక్నాలజీతో రికవరీ చేసి పోలీస్ కమిషనర్ మేడమ్ గారి ఆదేశానుసారం గజ్వేల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఈరోజు ఇన్స్పెక్టర్ రవికుమార్, ఎస్ఐ రఘుపతి, సంబంధిత బాధితులకు అందజేశారు గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్, మాట్లాడుతూలి సెల్ ఫోన్ పోయిందా.. అయితే టెన్షన్ పడకండి.. వెంటనే సీఈఐఆర్ లాగిన్ అయి వివరాలు నమోదు చేసుకుంటే తొందర్లోనే ఫోన్ ఎక్కడుందో కనిపెట్టొచ్చని తెలిపారు. ప్రస్తుత రోజుల్లో చిన్నవాళ్ల నుంచి వృద్ధుల వరకు ప్రతిఒక్కరి జీవితంలో సెల్ఫోన్ ఒక భాగమైపోయింది. ఒక్కోసారి ఫోన్ కనిపించకపోయినా.. ఎక్కడైనా పోగొట్టు. కున్నా.. ఎవరైనా దొంగిలించినా.. ఆ బాధ వర్ణణాతీతం. ఈ సమస్యను అధిగమించేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక వెబ్ సైటను అందుబాటులోకి తీసుకొచ్చింది.. అదే సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్). సెల్ఫోన్ పోయిన వెంటనే సీఈఐఆర్ వెబ్సైట్ లో పూర్తి వివరాలు నమోదు చేస్తే వీలైనంత తొందరగా దొరికే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. పడిపోయిన దొంగలించబడిన ఫోన్లు దొరికిన సంబంధిత బాధితులు ఆనందం వ్యక్తం చేసినారు పోయిన ఫోన్లు మళ్లీ దొరకదు అనుకున్నాము, కానీ పోలీసులు నూతన టెక్నాలజీ ఉపయోగించి ఫోన్లు రికవరీ చేసి అందించినందుకు సంబంధిత బాధితులు ఆనందం వ్యక్తం చేసి గజ్వేల్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సెల్ఫోన్ అందుకున్న బాధితులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా యువజన నాయకుడు మామిడి రాజు జన్మదిన వేడుకలు



**ఇల్లంతకుంట, ఆగస్టు 31 (మన వార్తా ప్రతినిధి):** ఇల్లంతకుంట మండల యువజన నాయకుడు మామిడి రాజు జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,మాజీ ఎంపీపీలు వుట్కూరి వెంకట రమణారెడ్డి,గుడిసె ఐలయ్య హాజరై బర్త్డే కేక్ను కట్ చేసి,మామిడి రాజుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలుక రామస్వామి,చిట్టి ప్రదీప్ రెడ్డి,సావనపల్లి రాకేష్,తిప్పారపు శ్రీనివాస్,మామిడి కమలాకర్,సాదుల నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కుంకుమ పూజలు తరలి వచ్చిన మహిళలు..



**జమ్మికుంట/హుజురాబాద్, ఆగస్టు 31( మన వార్త ప్రతినిధి):**
హుజురాబాద్ స్థానిక పట్టణంలోని విద్యానగర్ లోని బాలమిత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం విగ్నేశ్వరుని మండపంలో మహిళలు కుంకుమార్చన పూజలను ఘనంగా నిర్వహించారు. పూజారి హరికృష్ణ ఆధ్వర్యంలో కుంకుమార్చన పూజలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు తమ భక్తి కొలది ఈ పూజలు జరుపుకున్నారు. ప్రత్యేకించి ఈ ఏడాది మండపాల్లో నిర్వహిస్తున్న కుంకుమ పూజలు మహిళా భక్తులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. ఉదయం నుంచే మండపాల వద్ద భక్తులు, ముఖ్యంగా మహిళలు, తమ కుటుంబ శ్రేయస్సు కోసం పూజల్లో పాల్గొనడానికి బారులు తీరారు. మండపాన్ని సుందరంగా అలంకరించిన నిర్వాహకులు, పూజకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు. పూజారి వేద మంత్రాలను పఠిస్తుండగా, భక్తులు భక్తిశ్రద్ధలతో వినాయకుడికి కుంకుమను సమర్పించారు. 'ఓం శ్రీ గణేశాయ నమః', 'గజాననం భూతగణాది సేవితం' వంటి మంత్రోచ్ఛారణలతో మండపమంతా మార్మోగింది. ప్రతి ఒక్కరూ తమ మనసులో ఉన్న కోరికలను వినాయకుడికి నివేదిస్తూ, సంతోషంగా కుంకుమ పూజలో పాల్గొన్నారు. ఈ పూజలో పాల్గొన్న భక్తులు మాట్లాడుతూ.... "గణపతికి కుంకుమ పూజ చేయడం వల్ల అన్ని కష్టాలు తొలగిపోయి, శుభాలు కలుగుతాయని నమ్ముతామని, ఈ ఏడాది మండపంలో ఈ పూజ చేయడం చాలా ఆనందంగా ఉంది అని తెలిపారు. మండప నిర్వాహకులు మాట్లాడుతూ, ఇంత పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనడం మాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని చెప్పారు. పూజ అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల వల్ల పండుగకు మరింత శోభ వచ్చిందని, నగరంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొందని స్థానికులు అభిప్రాయపడ్డారు. కుంకుమ పూజలు ఇలాగే మరిన్ని రోజులు కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలమిత్ర యూత్ అసోసియేషన్ నిర్వాహకులు సబ్బని శివాజీ, దేవోజు శ్రీనివాస్, రాజు, కన్నం శ్రీనివాస్, కేసరి మధుకర్ రావు, మాసాడి లింగారావు, ఎదురుగట్ల రమేష్, కర్ణ కంటి శ్రీనివాస్, పోరండ్ల సమ్మయ్య, బెదరకోట శ్రీనివాస్, ముశం శ్రీనివాస్, పబ్బు ఐలయ్య, యాళ్ల సంజీవరెడ్డి, పల్లె అభిరామ్, ఎదురుగట్ల నాగరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగింది. కుంకుమార్చన పూజ అనంతరం భక్తులకు అన్నదాన వితరణ నిర్వహించారు. అన్నదాన దాతలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.రాడార్ డయాగ్నోసిస్ ఆధ్వర్యంలో ఉచిత పరీక్షల నిర్వహణ.హన్మకొండ పట్టణంలోని రాడార్ డయాగ్నోసిస్ సెంటర్ వారిచే ఆదివారం హుజురాబాద్ లోని బాలమిత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేశుని మండపం వద్ద కాలనీ వాసులకు ఉచితంగా షుగర్, బిపి, హెచ్డి ల్ఎల్, ఎల్డిఎల్, ట్రై గ్లిజరిడేస్, విఎల్డిఎల్వి/ఎల్ రేటియో, బ్లడ్ గ్రూపింగ్ తదితర పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసిన రాడార్ డయాగ్నోసిస్ అధినేత డాక్టర్ సకినాల కపిల్ – అనూష దంపతులకు యూత్ అసోసియేషన్ నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## సాయి గణేష్ మహారాజ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం......



**కుత్బుల్లాపూర్, ఆగష్టు31(మన వార్త ప్రతినిధి రాజు)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 129 సూరారం డివిజన్, సంజయ్ గాంధీనగర్ లో సాయి గణేష్ మహారాజ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 50 మందితో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని,10 మంది నిరుపేద విద్యార్థులకు వారి చేతుల మీదిగా 50 ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. అనంతరం రక్తదానం చేసి యువకులను కూన శ్రీశైలం గౌడ్ అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయకుడి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నియోజకవర్గం ప్రజలు,యువకులు గణపతి మండపం చుట్టుపక్కల జాగ్రత్తగా ఉంటూ ఆ విగ్నేశ్వరుడికి పూజలు అందించాలన్నారు. విగ్నేశ్వరుడి ఆశీస్సులతో నియోజకవర్గం ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాములు,కూన రాఘవేందర్ గౌడ్, పెద్ద అరుణ్ కుమార్, అనిల్ కుమార్, హనుమంతరావు,సింగారయ్య, గోపాల్ రెడ్డి , పున్నారెడ్డి , రాములు కుమార, జైపాల్ రెడ్డి,రాజ కుమార్ , అనిల్ కుమార్,రాజశేఖర్ , అనిల్, హరి, సత్యనారాయణ, గిరి, డాక్టర్ అజయ్, వీర మణికంఠ, సాయి, వినోద్ , సతీష్ రెడ్డి , ప్రకాశ్ రెడ్డి , వివేక్ , కార్తీక్, లక్ష్మి నర్సింహా రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఇటీవల కురిసిన వర్షానికి కాట్రియాల లో కొట్టుకపోయిన చెరువు కట్టను పరిశీలించిన జిల్లా కలెక్టర్...



**రామాయంపేట ఆగష్టు 31 (మన వార్తా ప్రతినిధి)**
వర్షాలతో కోతకు గురైన చెరువు కట్టలను రోడ్లను పరిశీలించడం జరుగుతుందని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు, రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలోని చెరువుకట్టను పరిశీలిస్తూ వెంటనే మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు, కాట్రియాల నుండి పర్వతాపూర్ వెళ్లే రహదారి వరద ప్రవాహానికి వంతెన, విద్యుత్ వైర్లు, కొట్టుకపోవడం వల్ల పునరుద్ధరించే దిశగా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు, వరదల వల్ల నష్టపోయిన ప్రజలకు ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందుతాయని ఆందోళన చెందకూడదని ఆయన వివరించారు, మూడు నాలుగు రోజుల్లో సాధారణ స్థితికి వచ్చే విధంగా చర్యలు చేపట్టామని ఆయన తెలిపారు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దూర ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని ఆయన సూచించారు, చెరువులు దాటి వెళ్ళవద్దని అవగాహన కల్పించినా కూడా పెడ చెవిన పెట్టి దాటడం వల్ల ప్రమాదాల బారిన పడుతున్నారని అటువంటి సాహసాలు ఎవరు కూడా చేయవద్దని కలెక్టర్ రాహుల్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో రామాయంపేట తహశీల్దార్ రజనీ,తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు,

## ఇటీవల కురిసిన వర్షాలకు కోతలకు గురిఅయిన వంతెనలు, రోడ్లు, కల్వర్టులను, పరిశీలించిన కలెక్టర్...



**నిజాంపేట ఆగష్టు 31 (మన వార్తా ప్రతినిధి)**
ప్రకృతి విలయతాండవంలో భారీ వర్షాలు వరదలతో జిల్లాలో పెద్ద ఎత్తున నష్టం వాటిల్లిందని, రోడ్లు కల్వర్టులు, వంతెనలు, తాత్కాలిక మరమ్మతులు చేపట్టి రవాణాను పునరుద్ధరించే దిశగా పటిష్ట చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు, నిజాంపేట మండలం చల్మెడ గ్రామంలోని నీటి ప్రవాహానికి కొట్టుకుపోయిన రెండు బ్రిడ్జిలను, నిజాంపేట నుండి నస్కల్ వెళ్లే దారిలో వరద ప్రవాణి కొట్టుకుపోయిన పురాతన బ్రిడ్జిలను రెవెన్యూ, రోడ్లు భవనాల అధికారులతో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, అధికారులు క్షేత్రస్థాయిలో ఆయా శాఖల వారీగా జరిగిన నష్టాన్ని అంచనా వేయాలని, తాత్కాలికంగా రవాణాలను పునరుద్ధరించే దిశగా ముందుకు పోతున్నట్లు ఆయన తెలిపారు, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రస్తుతానికి తాత్కాలిక మరమ్మతులు చేసి అనంతరం శాశ్వత ప్రతిపాదికన పనులు చేపట్టేందుకు నివేదికలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన సూచించారు, పంట నష్టానికి సంబంధించి వివరాలు సేకరిస్తున్నామని పంట పొలాలు కొన్ని ప్రాంతాలలో నీటిలో మునిగిపోయాయని మరికొన్ని ప్రాంతాలలో ఇసుకమేటలు వేసినవని వ్యవసాయ అధికారులు అంచనాలు వేస్తున్నట్లు ఆయన అన్నారు, జిల్లావ్యాప్తంగా 130 గ్రామాలకు విద్యుత్తు అంతరాయం ఏర్పడిందని యుద్ధ ప్రాతిపదికన అహర్నిశలు శ్రమించి విద్యుత్తును పునరుద్ధరించడం జరిగిందని చెప్పారు, తాగునీటికి ఇబ్బంది లేకుండా మిషన్ భగీరథ పైపులను మరమ్మతులు చేపట్టి త్రాగునీటి సమస్య రాకుండా చూడడం జరుగుతుందని, 50 సంవత్సరాలలో ఇంత పెద్ద ఎత్తున ప్రకృతి విలయతాండవం చూడలేదని గ్రామాల పెద్ద మనుషులు చెప్పినట్లు ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాజిరెడ్డి, అర్ ఐఇమాద్, మండల అధ్యక్షుడు వెల్దుర్తివెంకటేష్ గౌడ్, చల్మెడ తాజా మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, ఇన్చార్జి ఎం పి ఓ వెంకట నరసింహారెడ్డి, కార్యదర్శి బజార్ ప్రశాంత్ గౌడ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రమేష్ కుమార్ సేవలు మరువలేనివి



**హసన్ పర్తి ఆగస్టు31(మనవార్త ప్రతినిధి):**ప్రతి ఉద్యోగికి విరమణ తప్పనిసరి విద్యుత్ సంస్థలో 33 సంవత్సరాలుగా హెల్పర్ ప్రస్థానం ప్రారంభమై లైన్ ఇన్స్పెక్టర్గా వినియోగదారులకు ఎంతో సేవ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నామని హనుమకొండ జిల్లా సూపర్డెంట్ ఆఫ్ ఇంజనీర్ మధుసూదన్ రావు అభిప్రాయపడ్డారు. ఆదివారం రోజు నాగారం సబ్ స్టేషన్ లో పదవి విరమణ చేస్తున్న రౌతు రమేష్ కుమార్. ఇన్స్పెక్టర్ సన్మాన సమావేశంలో మాట్లాడుతూ. రమేష్ కుమార్ ఒకపక్కప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే మరోపక్క దళిత బహుజన పక్షాన అనేక పోరాటాలు చేసిన నాయకుడని ఆయన వ్యక్తం చేశారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా తన జీవితాన్ని ఉద్యోగ ఉద్యోగం పట్ల నిబద్ధతను చాటుకున్న రమేష్ ను ఆయన అభినందించారు. ఈ సన్మాన కార్యక్రమానికి రూరల్ తరుణ్ ఏఈ అధ్యక్షత వహించారు ఈ సమావేశంలో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా రమేష్ తన విధి నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని గతంలో వినియోగదారుల పట్ల ఆయన చేసిన సేవలు మరువలేను అని ఆయన అన్నారు విద్యుత్ సంస్థలో పనిచేయడం తను ఏలాంటి సమస్యలున్న వాటిని పరిష్కరించేందుకు అధికారులకు రమేష్ కుమార్ సహకరించేవాడని ఈ సందర్భంగా అధికారులు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. దానయ్య. హసన్పర్తి సురేష్ కుమార్ లైన్మెన్, సురేష్ ,రాజకుమార్,శ్రీనివాస్ సబ్ ఇంజనీర్, వెంకటేశ్వర్లు తదితరులు ఈ సమావేశం లో పాల్గొనారు.

## వరంగల్ కమిషనరేట్ పరిధిలో కొలువుదీరిన గణేష్ విగ్రహాలు 6683




**-వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్...**

**హనుమకొండ ఆగస్టు31(మనవార్త ప్రతినిధి):**వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 6683 గణపతి ప్రతిమలు పూజలందుకుంటున్నాయని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. గణపతి నవరాత్రులను పురస్కరించుకోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రశాంతవంతమైన వాతవరణంలో గణపతి నవరాత్రులు కోనసాగుతున్నాయని. వినాయక చవితి పండుగ కొద్ది రోజుల ముందు నుండే వరంగల్ పోలీసుల ప్రజల గణపతి మండపాలన నిర్వహణపై నిర్వహకులతో పాటు ప్రజలు అవగాహన కల్పించడంతో గతంలో ఎప్పుడు లేని విధంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 6683 విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో సెంట్రల్ జోన్ పరిధిలో 2675 విగ్రహాలను నెలకోల్పడగా, ఈస్ట్‌జోన్ పరిధిలో 2043 విగ్రహాలు, లాగే వెస్ట్ జోన్ పరిధిలో 1945 విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగింది. గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరంలో 50%శాతం అధికంగా గణేష్ మండళ్ళు ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యంగా ప్రజలు, మండప నిర్వహకులు సైతం పోలీసుల పిలుపునందుకోని 6526 విగ్రహాలకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీస్ ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవడం విశేషం. విగ్రహాల సంఖ్య పెరిగిన సంబందిత స్టేషన్ పోలీస్ అధికారులు, సిబ్బంది మాత్రం మరింత ఉత్సహంతో తమ పరిధిలోని ప్రతి గణపతి నవరాత్రి మండళ్ళను సందర్శించడం పాటు, నిర్వహకులు ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాట్లపై పోలీసులు క్షేత్ర స్థాయిలో పరిశీలించడంతో పాటు నిర్వహకులకు పలు సూచనలు చేయడంతో పాటు. ఏర్పాటు చేసిన గణపతి విగ్రహాల ప్రదేశం వివరాలను ఖచ్చితం తెలుసుకోనేందుకుగాను స్థానిక పోలీసులు స్టేషన్ పరిధిలో విగ్రహాల వివరాలను జియో ట్యాగింగ్ చేయడం జరిగింది. ఈ ఏడాది మొత్తం 6354పైగా విగ్రహాలను జియో ట్యాగింగ్ చేయడం జరిగింది. దీని ద్వారా స్థానిక పోలీస్ అధికారులు పెట్రొలింగ్ సిబ్బంది సైతం పగలు,రాత్రి సమయాల్లో గణపతి మండపాలను సందర్శించడంతో పాటు ఈ మండపాలలో ఏర్పాటు చేసిన పాయింట్ బుక్‌ల్లో పెట్రో సిబ్బంది సంతకాలు చేయడం ద్వారా మండప నిర్వహకులను సైతం అప్రత్తం చేయడం జరుగుతోంది. అలాగే ప్రధానం ప్రతి స్టేషన్ అధికారి తమ పరిధిలో నెలకొల్పబడిన గణేష్ విగ్రహాలను సందర్శించడంతో పాటు, నిర్వహకులను ఎప్పటికుప్పుడు తగిని రీతిలో సూచనలు చేస్తున్నారు. ఇదే రీతిలో త్వరలో నిర్వహించబడే నిరజ్జనం కార్యక్రమానికి సైతం మండప నిర్వహకులు,ప్రజలు సైతం పోలీసుల సూచనలను పాటిస్తూ నిమజ్జన కార్యాక్రమాన్ని విజయవంతం చేయగలరని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

## 42% రిజర్వేషన్ బిల్ అసెంబ్లీలో పాస్ చేసినందుకు కృతజ్ఞతలు



**-రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్...**

**మొయినాబాద్ ఆగష్టు 31:(మన వార్త ప్రతినిధి )**

అసెంబ్లీలో రిజర్వేషన్లపై ఉన్న పరిమితి ఎత్తివేస్తూ స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం బిల్ అసెంబ్లీలో పాస్ చేసి ఆమోదించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు పీసీసీ అధ్యక్షులు మహేశకుమార్ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి బీసీ వర్గాల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 42%బీసీ రిజర్వేషన్ బిల్ చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీ ప్రజలు రుణపడి ఉంటారన్నారు, రాబోయే రోజులలో బీసీ లు రాజకీయంగా, సామజికంగా, ఆర్థికంగా ఎదుగుతారని దిమా వ్యక్తం చేశారు.

## పూర్వ విద్యార్థి కుటుంబానికి మిత్రుల ఆర్థిక సహాయం




**జమ్మికుంట,హుజూరాబాద్, ఆగస్టు 31( మన వార్త ప్రతినిధి):** హుజురాబాద్, ఆగస్టు 31:ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్ఎస్ సి 1994- 95 బ్యాచ్ పూర విద్యార్థి బొడిగ తిరుపతిగౌడ్ కుమారుడు బోడిగే సందీప్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు సందీప్ కు ఇద్దరు చిన్నారులు ఉండడంతో వారిని మానవతా దృక్పథంతో ఆదుకోవాలని ఎస్ఎస్సి బ్యాచ్ మిత్రులందరు పూనుకున్నారు. తలా కొంత వేసుకొని పూర్వ విద్యార్థులు (మిత్రులు) కొందరు ఆదివారం వారి ఇంటికి వెళ్లి పిల్లల పేరున ఆర్థిక సహాయం(రూ 10వేలు) అందజేశారు. చిన్ననాటి మిత్రుని కుటుంబము కష్టాల్లో ఉందని తెలుసుకొని చేదోడు వాదోడుగా ఉండాలని మంచి ఆలోచనతో పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చి మిత్రుని కుటుంబానికి అండగా నిలవడం పట్ల పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మోరే కుమార్, గోస్కుల చందు, అలిసిరీ శశిభూషణ్, చీకోటి వెంకటరమణ, పిన్ రెడ్డి రాజేందర్ రెడ్డి, పూర్వ విద్యార్థి బొడిగ తిరుపతిగౌడ్ అతని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## విఘ్నాలు కలగకుండా విఘ్నేశ్వరుడు చల్లంగా చూడాలి

**-మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి..**

**చిన్న శంకరంపేట ఆగష్టు 31(మన వార్తా ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని ఏర్పాటుచేసిన వినాయక మండపాలలో మెదక్ మాజీ ఎమ్మెల్యే టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం ఆమె అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు, మండపాల



వద్ద పూజలు నిర్వహించేందుకు వచ్చిన మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డిని మండప నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విఙ్ఞేశ్వరుని కృపతో ఎలాంటి విఘ్నాలు కలగకుండా ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆమె స్వామి వారిని కోరుకున్నట్లు తెలిపారు, ఈ నియోజకవర్గంతో పాటు ఈ జిల్లా ఈ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, రైతులంతా బాగుండాలని వినాయక చవితి నుండి మండపాలను ఏర్పాటు చేసి వినాయక ప్రతిమలను ప్రతిష్టించి నవరాత్రులు జరుపుకొని చెరువులలో నిమజ్జనం చేసే ఆనవాయితీ నాటి నుండి వస్తుందని, గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు ఆటంకం ఏర్పడిందని, యువకులు చెరువులు కుంటలు తెగిపోయిన విషయంలో ముందుకు వచ్చి బాగా సహకరించారని , వర్షాల ప్రభావంతో చాలాచోట్ల విద్యుత్ ప్రమాదాలు జరిగాయని విద్యుత్ సమస్య తలెత్తిందని, ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండి స్వామివారి నిమర్జనం చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని విద్యుత్తు స్తంభాలు అయిపోయి చాలా ఇబ్బందులు ఎదురయ్యాయని, చెరువులన్నీ నిండి ఉన్నాయి కాబట్టి నిమజ్జన సమయంలో యువకులు జాగ్రత్తగా ఉంటూ ఎలాంటి అపాయాలు జరగకుండా చూసుకోవాలని ఆమె తెలిపారు, వర్షాల కారణంగా ఆస్తి నష్టం ప్రాణనష్టం జరిగిన వారికి ప్రభుత్వం ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజు, మాజీ సర్పంచులు కుమార్ గౌడ్, పూలపల్లి యాదగిరి యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ నాయక్, మంచాల లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ ఏమ వెంకటేశం, బిఆర్ఎస్ నాయకులు ఏమ చంద్రం,శ్రీనివాస్, నరేష్, ప్రసాద్, నవీన్, ఉపేందర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో మున్సబ్ మెజిస్ట్రేట్ కం జూనియర్ సివిల్ జడ్జి కోర్టును నెలకొల్పాలి



**జమ్మికుంట, ఆగస్టు 31( మన వార్త ప్రతినిధి)** జమ్మికుంట పట్టణంలో వర్తక సంఘం హాల్లో జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాలకు చెందిన న్యాయవాదులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జమ్మికుంటలో మున్సబ్ మెజిస్ట్రేట్ కం జూనియర్ సివిల్ జడ్జి కోర్టును నెలకొల్పాలని ఉమ్మడిగా 30 మంది న్యాయవాదులు ఏకాభిప్రాయంతో తీర్మానం చేశారు. జమ్మికుంట పట్టణ మరియు మండలం, వీణవంక, ఇల్లందకుంట మండలాలతో కలుపుకొని సివిల్ మరియు క్రిమినల్ కేసులు దాదాపుగా 4000 విచారణలో ఉన్నాయని తెలిపిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట సీనియర్ న్యాయవాది శేషాల సారంగపాణి అకాల మరణం గుర్తుచేసుకొని వారి ఆత్మ శాంతించాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా జమ్మికుంట కోర్టు సాధన కమిటీ ఆడక్ కమిటీని వేశారు. ఈ కమిటీలో ఏబుషి లింగారెడ్డి, పొట్లపల్లి శ్రీధర్ బాబు, మొలుగూరి సదయ్య , నూతల శ్రీనివాస్, రావికంటి మధుబాబు, పిట్టల రాజేష్, అప్పని రాజు, మ్యాదరి పద్మలత, జోష్ణ దేవి, మరియు అడ్వైజరీ కమిటీలో : వంగల పవన్ కుమార్, కడార్ల సాంబమూర్తి, కనకం తిరుపతి లను ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వంగల పవన్ కుమార్, ఏ బూసి లింగారెడ్డి, పొట్లపల్లి శ్రీధర్ బాబు, నక్క సత్యనారాయణ, కడార్ల సాంబమూర్తి, మొలుగూరి సదయ్య, నూతల శ్రీనివాస్, కనకం తిరుపతి, రావికంటి మధుబాబు, మొలుగూరి పద్మావతి, మ్యాదరి పద్మలత, జోష్ణ దేవి, సుకన్య, శ్రీరామ్ శిరీష, అబ్బరవేణి రాజు, వంశీకృష్ణ గూడెపు, యంగల లింగమూర్తి, అప్పని రాజు, పిట్టల రాజేష్, ముంజాల విజయ్, మోరే కళ్యాణ్, గుండ వరప్రసాద్, నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గంగా అవెన్యూ గణేష్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా, ఆగస్టు 31 మన వార్త** : అల్వాల్ సర్కిల్ 133 డివిజన్ పరిధిలో గంగా అవెన్యూ గణేష్ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా అన్నదాన కార్యక్రమం భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించబడింది. ఈ గణేష్ కమిటీకి ప్రెసిడెంట్ విజయ్ రెడ్డి, జనరల్ సెక్రటరీ సురేందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రాచకొండ వెంకటేష్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ప్రతీ సంవత్సరం వినాయక చవితి పండుగను పురస్కరించుకుని గణేష్ కమిటీ సేవా కార్యక్రమాలు చేపడుతూ వస్తున్నది. ఈ సంవత్సరం కూడా వందలాది మంది భక్తులు పాల్గొన్న సామూహిక అన్నదానాన్ని విశేషంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, శోభన్ బాబు, మహమ్మద్ జావిద్, మహేష్ చెలిమెల హాజరై గణేష్ కమిటీ సేవా కార్యక్రమాన్ని అభినందించారు. భక్తి, సాంస్కృతిక ఉత్సాహం మాత్రమే కాకుండా సమాజంలో ఐక్యత, సౌహార్దం, సేవా భావం పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని వారు పేర్కొన్నారు. గణేష్ మండపంలో స్వామివారి ఆశీర్వాదాల మధ్య భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. స్థానికులు, కమిటీ సభ్యులు, యువతీయువకులు భక్తుల సేవలో నిమగ్నమై క్రమపద్ధతిలో అన్నదానాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు గణేష్ కమిటీ సేవా భావాన్ని ప్రశంసించారు. చిన్నా పెద్దా అందరూ ఉత్సాహంగా పాల్గొనడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## ప్రధాని నరేంద్ర మోడీకి క్షమాపణ చెప్పాలంటూ రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిజెపి నాయకులు



**చిన్న శంకరం పేట ఆగస్టు 31 (మన వార్త ప్రతినిధి)** ఇటీవల బీహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోడీ తల్లి పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఆదివారం మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో మెదక్ చేగుంట రహదారిపై రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పోగుల రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ప్రధాని మోదీ తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరమని రాహుల్ గాంధీ భేషరతుగా క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మల్లారెడ్డి, సురేష్ గౌడ్, మూర్తి శంకర్, దశరథ్, నరేందర్ రెడ్డి ,ఆకుల రాజు, శంకర్, మంజుల, మేడి శ్రీమన్, తదితరులు పాల్గొన్నారు

## విఘ్నేశ్వరుని వద్ద ఘనంగా అన్నదాన కార్యక్రమం



**తూప్రాన్ ఆగస్టు 31 (మన వార్తా ప్రతినిధి)**తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలోని శ్రీ వినాయక ఆదర్శ యువజన సంఘం మండపం వద్ద ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతిరోజు అత్యంత భక్తిశ్రద్ధలతో విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. రాత్రి వేళలో భజన కార్యక్రమాలతో గణనాథుని ఘనంగా కొలుస్తున్నారు. కాగా శనివారం గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ మన్నే మహదేవీ నవీన్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ మహాదేవి నవీన్ యాదవ్ ను సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తాజా మాజీ ఉప సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, సంఘ అధ్యక్షులు కాస సత్యం, ఉపాధ్యక్షులు జి న్నస్వామి, పెంటా రెడ్డి , కొండల్ రెడ్డి, జిన్న వెంకటేశం, జింక శేఖర్ ,పిట్ల యాదగిరి, జిన్న రమేష్ , గుల్లపల్లి స్వామి, కార్యవర్గ సభ్యులు మన్నె రమేష్ , జిన్న నర్సింలు, కొంతం శివులు, శకుంతల గ్రామస్తులు,భక్తులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి



**-డీఎస్పీ నరేందర్ గౌడ్...**

**చిన్న శంకరంపేట ఆగష్టు 31 (మన వార్త ప్రతినిధి)** ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని పోలీసు ఉద్యోగం అంటే కత్తి మీద సాములాంటిదని తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ అన్నారు, ఆదివారం మండల కేంద్రంలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహించిన వెంకట నరసింహారావు పదవి విరమణ సందర్భంగా స్థానిక రాధేశ్యామ్ ఫంక్షన్ హాల్ లో ఎస్ఐ నారాయణ గౌడ్ ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశానికి డి.ఎస్.పి నరేందర్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ అనేది సహజమైనధని, వృత్తిలో చేసిన సేవలే చిరకాలంగా గుర్తిండిపోతాయని ఆయన అన్నారు, పోలీసు ఉద్యోగం అంటే 24 గంటలు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలు అందించవలసి ఉంటుందని తెలిపారు, అనంతరం వెంకట నరసింహారావు దంపతులకు శాలువలతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో రామాయంపేట సిఐ వెంకటరాజా గౌడ్, చిన్న శంకరంపేట ఎస్సై నారాయణ గౌడ్, చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి, నిజాంపేట ఎస్సై రాజేష్, నార్సింగ్ ఎస్ఐ సృజన, స్థానిక పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతులకు తప్పని తిప్పలు



**చిన్న శంకరం పేట ఆగష్టు 31(మన వార్తా ప్రతినిధి)** యూరియా కోసం రైతులు కష్టాల తప్పడం లేదు పనులు మానుకొని యూరియా కోసం రోజుల తరబడి తిరుగుతున్న ఒక్క బస్తా యూరియా దొరకడం లేదని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఆదివారం మండలంలోని జంగరాయి సొసైటీకి యూరియా వచ్చిందన్న విషయం తెలుసుకున్న రైతులు ఒక్కసారిగా సొసైటీ వద్దకు చేరుకోవడంతో తీవ్ర ఉద్రుక్తత పరిస్థితి నెలకొంది మహిళలు సైతం చంటిపాపలను ఎత్తుకొని క్యూ లైన్ లో చెప్పులు పెట్టి నిలుచున్నారు సరిపడా బస్తాలు ఇవ్వకపోవడంతో పొద్దంతా పనులు మానుకోని సొసైటీ ల వద్ద పడికాపులు పడవలసి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు చివరికి ఒక్కొక్క రైతుకు రెండేసి సంచులు చొప్పున యూరియా అందించారు కొంతమంది రైతులకు యూరియా దొరకక ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ నిరాశతో వెనుతిరిగారు.

## ఆటో యూనియన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు



**-ఆర్యవైశ్య నాయకుడు నానాజీ ఆధ్వర్యంలో అన్నదానం...**

**గజ్వేల్ ఆగస్టు 31 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ అటో యూనియన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు ఆదివారం 5 వ రోజు విశేష పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు స్తానిక ఆర్యవైశ్య నాయకులు నానాజీ కుటుంబ సభ్యుల సౌజన్యంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్యవైశ్య మహాసభ పట్టణ ఉపాధ్యక్షుడు అయిత సత్యనారాయణ మాట్లాడుతూ అందరికి వినాయక నవరాత్రి శుభాకాంక్షలు తెలిపారు, ఆటో యూనియన్ సభ్యులు గణపతి నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండుగ గా నిర్వహించడం అభిందనీయం అని గణపతి అనుగ్రహంతో ఆటో కార్మికుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని కోరుకుంటూ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన నానాజీ కుటుంబ సభ్యులకు స్వామి వారి కరుణ కటాక్షాలు ఉంటాయని అన్నారు ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కంటమహేశ్వర కల మండలి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం



**-ముఖ్య అతిథులుగా కమలాపూర్ సిఐ హరికృష్ణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ మౌటం కుమారస్వామి..**

**కమలాపూర్ ఆగస్ట్ 31 మన వార్త ప్రతినిధి** హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని మార్కెట్ ప్రాంతంలో గల కంఠమహేశ్వర కళామండలి వారి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా కమలాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మౌటం కుమారస్వామి హాజరై భక్తులకు భోజనం వడ్డించారు కంట మహేశ్వర కళామండలి వారు అనేక సంవత్సరాలుగా భక్తుల కోసం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వినాయక నవరాత్రి ఉత్సవాలు చేపడుతూ భక్తి భావాన్ని పెంపొందిస్తున్నారని అభినందించారు రానున్న కాలంలో ఇంకా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రేరణగా నిలవాలని కోరారు ఈ కార్యక్రమంలో కంఠమహేశ్వర కళామండలి అధ్యక్షులు మర్కా అశోక్ ఉపాధ్యక్షులు పబ్బు రామన్న పచ్చిమట్ల రాజేష్ ప్రధాన కార్యదర్శి పెరుమళ్ళ పరశురాములు కోశాధికారి మార్క రవి డైరెక్టర్లు పెరుమల్ల గోపాల్, బాలసాని లక్ష్మణ్ దూలము తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలలో సొసైటీ చైర్మన్ ప్రత్యేక పూజలు



**జమ్మికుంట, ఆగస్టు 31( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మున్సిపల్ పరిధి మొత్కులగూడెంలో వినాయక మండపాలలో జమ్మికుంట సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్ ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పలు వండపాలలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. మండపాల నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విఘ్నేశ్వరుని కృపతో ఎలాంటి విఘ్నాలు కలగకుండా ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని స్వామిని వేడుకున్నట్లు తెలిపారు.నవరాత్రుల అనంతరం నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలని కోరారు.

## కిష్టాపూర్ హల్దీ వాగు పై రాక పోకలు పున:ప్రారంభం



**-తగ్గిన హల్దీ వాగు ప్రవాహం..**

**తూప్రాన్ ఆగస్టు 31 (మన వార్త ప్రతినిధి)** తూప్రాన్ మండలం కిష్టాపూర్ హల్ది వాగు కల్వర్టుపై నుండి గత కొన్ని రోజులుగా నీటి ప్రవాహం ఉధృతంగా ఉంది. దీంతో ఆ మార్గం గుండా రాకపోకలు సాగించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. శనివారం నీటి ప్రవాహం పూర్తిగా తగ్గడంతో రాకపోకలకు సుగమం అయిందని తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి తెలిపారు. అయితే ఆబోతుపల్లి మీదుగా గుండ్రెడ్డిపల్లి వెళ్లే కల్వర్టు నీటి ప్రవాహానికి పూర్తిగా ధ్వంసం కావడంతో ఆ రహదారి గుండా వెళ్లే గ్రామాల ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. అయితే హ్యాము పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం 4.5 కోట్లతో వంతెన పనుల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిందని, త్వరలో పనులు ప్రారంభిస్తారని ఆర్డిఓ ఈ సందర్భంగా తెలిపారు.

## స్థానిక సమస్యలు పరిష్కరించాలి..



**-సిపిఎం మండల కార్యదర్శి శీలం అశోక్.**

**జమ్మికుంట, ఆగస్టు 31( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మోత్కులగూడెం,దుర్గా కాలనీలో సిపిఎం బృందం ఆదివారం ఇంటింటి సర్వే నిర్వహించి పలు సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి శీలం అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నా స్థానిక సమస్యలు పరిష్కరించడం లేదని దుర్గా కాలనీ లోని డ్రైనేజీ సౌకర్యం సరిగా లేక ఇళ్లలోకి మురుగు నీరు చేరుతుందని, పందులు కుక్కలు, దోమలు వస్తున్నాయని వీటి బారిన పడి కాలనీవాసులు ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కాలనీలో నీటి నిల్వ ఉండడం వలన అనేక అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని మున్సిపల్ అధికారులు మౌలిక సదుపాయాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. ఈ ఏరియాలో ఖాళీ స్థలం ఉండడం వల్ల చెట్లలో మురికి నీరు, చెత్తా చెదారం చేరి దుర్గంధం మస్తున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని, రేషన్ కార్డు లేని పేదలకు తక్షణమే రేషన్ కార్డులు ఇవ్వాలని, నగరంలో రోడ్లు డ్రైనేజీ బాగు చేయాలని అన్నారు.కొంతమంది దగ్గర ఉన్నటువంటి ఇందిరమ్మ ప్రొసిడెంట్ కాపీలను మళ్లీ వెనక్కి తీసుకోవడం ఏంటి అని ప్రశ్నించారు. మళ్లీ రీసర్వే నిర్వహించి అర్హులైన వారికి వెంటనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా ప్రజా సమస్యలన్నింటిని పట్టించుకోని పరిష్కరించాలని డిమాండ్ చేశారు.లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు జక్కుల రమేష్ యాదవ్, దండిగారి సతీష్, వడ్లూరు కిషోర్ కుమార్, గేరే రాజకుమారి, కన్నం సదానందం తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం ఇబ్బందులు పడుతున్న రైతన్నలు



**నార్సింగి ఆగష్టు 31(మన వార్తా ప్రతినిధి)** నార్సింగి మండల కేంద్రంలో ఆదివారం ఉదయం 4 గం నుంచి ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం తో పాటు మరో ఎరువుల దుకాణం వద్ద యూరియా కోసం రైతులు బారులు తీరారు. ఒక పక్క మగవారు లైన్ లో నిలబడితే, మరో పక్క ఆడవారు నిలుచున్నారు. పంటలు వేసి యూరియా ఎరువు వేయక మడులు ఎర్రబడుతున్నాయని, సరైన సమయం లో యూరియా వేయకపోతే పంట నష్ట పోతామని రైతుల ఆవేదన చెందుతున్నారు. అన్ని పనులు వదులుకుని యూరియా కోసం లైన్లో నిలబడాల్సి వస్తుందని, ఆడ వారు సైతం ఇంటి పని వంట పని వదిలి పడిగాపులు పడాల్సిన దుస్థితి వచ్చిందని బాధను వ్యక్తం చేశారు. తమ జీవన ఆధారం వ్యవసాయమే అని, వేసిన పంట సరిగ్గా పండక పోతే తమ బతుకులు ఆగం అవుతాయని, ఏమి తిని బతకాలని ఆందోళన వ్యక్తం చేశారు.గంటల తరబడి వరసలో నిలుచున్నా యూరియా సంచి దొరుకుతుంది అన్న నమ్మకం లేదని, అందరికీ సరిపడ ఎరువులను ఆలస్యం చేయకుండా సరఫరా చేయాలని రైతులు డిమాండ్ చేశారు. రెండు దుకాణాలలో వచ్చిన ఒక్కో లోడ్ యూరియా రైతులు అందరికీ సరిపోక గంటల కొద్దీ ఆశ తో నిలుచున్న కొంత మంది రైతులు వట్టి చేతులతో వెనుదిరిగారు. యూరియా కోసం ఆవేదనతో బారులు తీరిన రైతులతో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు, మాజీ వైస్ ఎంపీటీసీ మల్లేష్ గౌడ్ లు మాట్లాడి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర విభజన నుంచి పది సంవత్సరాలు పాలించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ హయాంలో ఎన్నడూ యూరియా కొరత ఏర్పడ లేదని అన్నారు. కేసీఆర్ ముందు చూపు తో సమయాని కంటే ముందే ఎరువులను పంపిణీ చేసేవారని, ఎన్నడూ రైతులకు ఇబ్బందులు కలగకుండా చూసుకున్న ఘనుడని కొనియాడారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ రైతుల కు కనీస అవసరమైన ఎరువులను సైతం సమయానికి అందివ్వలేక పోతుందని ఎద్దేవా చేసారు.కేసీఆర్ రైతులను రాజును చేస్తే రేవంత్ రెడ్డి రైతుల బతుకులు ఆగం చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే అందరికీ సరిపడ ఎరువులను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఎరువుల కొరత పై ఇంచార్జి మండల వ్యవసాయ అధికారి హరి ప్రసాద్ ను వివరణ కోరగా మండలంలో ఎరువుల కొరత లేదని స్పష్టం చేశారు. మండలంలో మొత్తం 5747 ఎకరాలలో పంట సాగు జరుగుతుందని, పంట సమయం పూర్తి అయ్యే వరకు మండల రైతులకు 633 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం అవుతుందని అన్నారు. ఆదివారం వరకు మండలానికి 381 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా జరిగిందని, మరో 252 మె. ట యూరియా అవసరం అవుతుందని అన్నారు. అవసరమైన సెప్టెంబర్ నెల కోటా యూరియా కూడా నిరంతరాయంగా పంపిణీ జరుగుతుందని, రైతులు ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు. యూరియా వాడకం కోసం ఇంకా సమయం ఉందని, రైతులు ప్రస్తుతానికి అవసరమైన మేర మాత్రమే కొనుగోలు చేయాలని అన్నారు. యూరియా అందుతుందో లేదో అని ఆందోళన పడి తదుపరి అవసరం కోసం కూడా ఇప్పుడే కొని పెట్టుకోవాల్సిన అవసరం లేదని, అలా చేస్తే ప్రస్తుతానికి అవసరమున్న రైతులు ఇబ్బందులు పడతారని, రైతులు సంయమనం పాటించాలని కోరారు.

# అపూర్వ కలయిక...



**-50 ఏళ్ల తర్వాత స్నేహితుల సమ్మేళనం**

**-వేములవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1975-76 పూర్వ విద్యార్థుల గోల్డెన్ జూబ్లీ సమ్మేళనం...**

**వేములవాడ ఆగష్టు 31 ( మన వార్త ప్రతినిధి)** ఒకటి కాదు రెండు కాదు...యాభై ఏళ్ల తర్వాత చిన్ననాటి స్నేహితులు ఒకే వేదికపై కలుసుకున్నారు. వేములవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1975-76 పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. ఆనాటి పాఠశాల వేదిక మళ్లీ విద్యార్థి దశలోని నవ్వులు, ఆటలు, జ్ఞాపకాలకు వేదికగా మారింది.ఆ సమయంలో 160 మంది విద్యార్థులు ఉండగా, ఈ వేడుకకు దాదాపు 70 మంది హాజరయ్యారని నిర్వాహకులు తెలిపారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో, పాత స్నేహితులు ఒకరిని ఒకరు గుర్తు చేసుకుంటూ కళ్లలో తేమ, పెదవులపై చిరునవ్వుతో మధుర క్షణాలను గడిపారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి జనశక్తి నాయకుడు కూర దేవేందర్ అలియాస్ అమర్ మాట్లాడుతూ...ఆనాటి ప్రభుత్వ పాఠశాలలు అన్ని వర్గాల ప్రజలకు విద్యకు పునాది వేశాయనీ ఈ వేదిక మళ్లీ బాల్యాన్ని గుర్తు చేసిందన్నారు.సమాజంలో ప్రస్తుత ఆధునిక పోకడలో యువత మత్తు పదార్థాల బారిన పడుతున్నారని,వారిని మంచి మార్గంలో నడిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.విద్య మనిషి అవునత్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.పూర్వ విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన వాసాలమర్రి విట్టల్, ఎల్ నారాయణరావు, నరాల వెంకటేశం, ఎం దేవేంద్రం, సాంబశివరావు వంటి ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. పూలమాలలు వేసి, కృతజ్ఞతలు తెలిపారు.ఈ వేడుకలో న్యాయవాదులు నర్సింగారావు, రేగుల దేవేందర్, ఎక్సైజ్ రిటైర్డ్ సిఐ చంద్రశేఖర్, రిటైర్డ్ ఉపాధ్యాయులు ఇప్పపూల దేవేందర్, రామశాస్త్రి రాములు, కటకం మల్లేశం, హరిబాబు, వారాల దేవయ్య, రమేష్, చికోటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో రాజన్న యూత్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ, అన్నదాన కార్యక్రమం


**వేములవాడ , ఆగస్టు 31 (మన వార్త ప్రతినిధి)** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని బద్దిపోచమ్మ ఏరియాలో రాజన్న యూత్ ( రాజన్న యూత్) సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక స్త్రీలైన సుహాసినులు పెద్ద సంఖ్యలో పాల్గొని, గణపతి దేవుని సమక్షంలో కుంకుమ పుష్పాలతో భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.పూజ అనంతరం రాజన్న యూత్ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. వందలాది మంది భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేస్తూ, సమాజానికి సేవ చేయడంలో యువత ముందుండాలనే సంకల్పాన్ని ఈ సందర్భంగా వారు చాటిచెప్పారు.కార్యక్రమానికి హాజరైన భక్తులు మరియు స్థానికులు మంచి స్పందననిచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలను రాజన్న యూత్ చేపట్టనున్నట్లు సభ్యులు పేర్కొన్నారు.

# 20 ఏళ్ళ సినిమాకు ఇంత రేటింగా..!



మన దర్శకులు ఏం మిస్సవుతున్నారో అప్పుడప్పుడు శాటిలైట్ ఛానల్స్ గుర్తు చేస్తూ ఉంటాయి. ఓటిటిలో వచ్చాక వీటిని చూడటం తగ్గిన మాట వాస్తవమే కానీ ఇప్పటికీ కొన్ని కోట్ల మధ్యతరగతి ఇళ్లకు కేబుల్ కనెక్షనే ప్రధాన వినోద సాధనం. అందుకే నిర్మాతలకు ఇంకా ఆదాయ వనరుగా ఉంది. అయితే ఈ మధ్య కాలంలో పెద్ద పెద్ద ప్యాన్ ఇండియా మూవీస్ కి సైతం భారీ టిఆర్పి రేటింగ్స్ రావడం లేదు. వందల కోట్లు కొల్లగొట్టిన పుష్ప 2, సంక్రాంతికి వస్తున్నాంలు బుల్లితెరపై మాత్రం అల వైకుంఠపురములో, టెంపర్, సరిలేరు నీకెవ్వరులను దాటలేకపోయాయి. ఇప్పుడు మనం చెప్పుకునే ముచ్చట వాటి గురించి కాదు. ఇటీవలే జెమిని ఛానల్ లో వెంకటేష్ పాత సినిమా సంక్రాంతి టెలికాస్ట్ అయ్యింది. ఇప్పటికే ఎన్ని వందలసార్లు ప్రసారం చేసుంటారో లెక్క చెప్పడం కష్టం. అయినా సరే జనాలు దీన్నే అతుక్కుపోయి చూశారు. అర్బన్ రూరల్ కలిపి ఏకంగా 6.08 రేటింగ్ సాధించింది. దానితో పాటు ఇతర ఛానల్స్ లో ప్రసారమైన నాగచైతన్య తండేల్ 5.08, సిద్ధు జొన్నలగడ్డ జాక్ 4.45 తెచ్చుకోవడం గమనార్హం. కేవలం అర్బన్ మాత్రమే తీసుకుంటే సంక్రాంతి (5.23) కన్నా తండేల్ (5.32), జాక్ (5.80) ముందంజలో ఉన్నాయి. అంటే సిటీలు కాకుండా పట్టణాలు, గ్రామాల్లో సంక్రాంతిని ఎగబడి చూశారని అర్థమవుతోంది. 2005లో విడుదలైన సంక్రాంతి అప్పట్లో బ్లాక్ బస్టర్ అయ్యింది. తమిళ మూవీ ఆనందంని నాలుగేళ్ల తర్వాత రీమేక్ చేసినా తెలుగు ప్రేక్షకులు పట్టం గట్టారు. వెంకటేష్ కున్న బలమైన ఫ్యామిలీ ఫాలోయింగ్ థియేటర్లను హౌస్ ఫుల్స్ చేసింది.

# ఆ ట్యాగ్ వద్దన్న తేజ సజ్జా




ఒకట్రెండు హిట్లు కొట్టగానే హీరోల పేర్ల ముందు ఏదో ఒక స్టార్ అని ట్యాగ్ యాడ్ అయిపోతుంది. బ్యాగ్రౌండ్ ఉన్నా లేకపోయినా.. ఇది కామన్ అయిపోయింది ఈ రోజుల్లో. పీఆర్ బ్యాచ్‌తో సోషల్ మీడియాలో ఊదరగొట్టించుకుంటూ, బయట విపరీతమైన ఫాలోయింగ్ ఉన్నట్లు ప్రొజెక్ట్ చేసుకుంటూ జనాలకు భ్రమలు కలిగిండానికి ప్రయత్నిస్తుంటారు. ఐతే 'హనుమాన్'తో తిరుగులేని విజయాన్ని అందుకుని.. మంచి మార్కెట్, ఫాలోయింగ్ సంపాదించుకున్న యువ కథానాయకుడు తేజ సజ్జా మాత్రం ఈ విషయంలో కొంచెం భిన్నంగానే ప్రవర్తిస్తున్నాడు. తన మాటలు, చేతలు చూస్తే అతనింకా నేల మీదే ఉన్నట్లు కనిపిస్తోంది. మిగతా హీరోల్లా స్టార్ అనిపించుకోవడానికి అతనేమీ తహతహలాడట్లేదు. పైగా తనకు ట్యాగ్‌లేమీ పెట్టొద్దని మీడియా వాళ్లనే అడుగుతున్నాడు. 'మిరాయ్' ట్రైలర్ లాంచ్ ప్రెస్ మీట్లో విలేకరులు తనను పాన్ ఇండియా స్టార్‌గా అభివర్ణిస్తే.. అలాంటి ట్యాగ్స్ వద్దే వద్దు అనేశాడు తేజ. 'హనుమాన్' సినిమా పెద్ద హిట్టయి, ఇప్పుడు 'మిరాయ్'కి కూడా పాన్ ఇండియా స్థాయిలో బజ్ క్రియేట్ అయిందంటే అందులో తన కష్టం ఎంత ఉందో.. అదృష్టం కూడా అంతే ఉందని.. గ్రహాలు అనుకూలించబట్టే తనకు ఇలా జరిగిందని అతనన్నాడు. ఇలాంటి విషయాల్లో ఎంత ప్లాన్ చేసినా.. కాలం కలిసి రావడం కూడా చాలా కీలకమని తేజ అన్నాడు. తనకంటే అందంగా ఉన్న వాళ్ళు, ప్రతిభావంతులు గల్లీకి పది మంది ఉంటారని.. కానీ అదృష్టవశాత్తూ తాను హీరోగా నిలబడగలిగానని అతనన్నాడు. 'పాన్ ఇండియా స్టార్' లాంటి ట్యాగ్స్ అస్సలు వద్దని.. అలా ప్రచారం చేసుకుంటే 'అబ్బా వీడికి ఇంతుందా' అన్నట్లు జనాలు అనుకుంటారని.. అందుకే అలాంటి వాటికి దూరంగా ఉండాలని అనుకుంటున్నానని తేజ స్పష్టం చేశాడు.

# ఆర్‌సిబి కొత్త అడుగు..

ఆ కుటుంబాలకు ఆర్థిక సాయం ప్రకటన 18 ఏళ్ల నిరీక్షణ తర్వాత ఈ ఏడాది జరిగిన ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఛాంపియన్‌గా నిలిచిన విషయం తెలిసిందే. అయితే అభిమానుల సంబరాలు ఎక్కువకాలం ఉండలేదు. బెంగళూరులో నిర్వహించిన ఆర్‌సిబి విజయోత్సవ ర్యాలీలో భారీగా జనం రావడంతో తొక్కిసలాట జరిగి 11 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 50 మందికి పైగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం, ఆర్‌సిబి మేనేజ్‌మెంట్ నిర్వహణ లోపాన్ని ఎత్తి చూపుతూ చాలా మంది విమర్శలు చేశారు. దీంతో మృతి చెందిన కుటుంబాలకు ఆర్‌సిబి తరఫున 10 లక్షలు, ప్రభుత్వం తరఫున 10 లక్షలు ఆర్థిక సాయం ప్రకటించారు. తాజాగా ఆర్‌సిబి అభిమానుల కోసం 'ఆర్‌సిబి కేర్స్' పేరుతో కొత్త కార్యక్రమం ప్రారంభించింది. తొక్కిసలాటలో మృతి చెందిన వారికి రూ.25 లక్షలు ఆర్థిక సాయం ప్రకటించింది. ఈ మేరకు సోషల్‌మీడియా వేదికగా ప్రకటన విడుదల చేసింది. "జూన్ 4.. మా హృదయం ముక్కలైన రోజు. ఆర్‌సిబి కుటుంబంలోని 11 మందిని కోల్పోయాం. ఆర్‌సిబి గౌరవంలో వారంతా భాగం. మన జ్ఞాపకాల్లో వాళ్లు లేని లోటు ప్రతిధ్వనిస్తుంది. ఎంత డబ్బు ఇచ్చిన వాళ్లు లేని లోటు తీర్చలేము. ఆర్‌సిబి వాళ్ల కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం ప్రకటిస్తోంది. ఇక కేవలం ఆర్థిక సహాయం కాదు.. వాళ్ల కుటుంబాలకు మేం అండగా ఉంటామని హామీ ఇస్తున్నాం. భవిష్యత్తులోని వారి గౌరవానికి భంగం కలగకుండా చర్యలు తీసుకుంటాం. అభిమానుల ఆకాంక్ష మేరకు ప్రతి అడుగు వేస్తాం" అని ఆర్‌సిబి సోషల్‌మీడియాలో పేర్కొంది.

# చివరి ఓవర్లో సిక్సులు కొట్టాల్సిందే



నారా రోహిత్ ని సోలో హీరోగా చూసి చాలా కాలమయ్యింది. అందుకే సుందరకాండ మీద గంపెడాశలు పెట్టుకున్నాడు. లక్కీగా టాక్ పాజిటివ్ గా వచ్చింది. మరీ ఎక్స్ ట్రాడినరి అనలేదు కానీ ఈ మాత్రం బాగుంటుందని కూడా చాలా మంది ఊహించకపోవడంతో చిన్న సర్ప్రైజ్ అనిపించింది. కానీ కలెక్షన్లు పెద్దగా లేకపోవడం విచిత్రం. మాములుగా ఇలాంటి చిన్న సినిమాలకు మౌత్ టాక్ మెల్లగా స్ప్రెడ్ అవుతూ రెండో రోజుకల్లా పికపవుతాయి. ఇది చాలాసార్లు జరిగింది. కానీ సుందరకాండకు అలాంటి సూచనలు కనిపించలేదు. దీంతో టీమ్ వెంటనే రంగంలోకి దిగి సక్సెస్ మీట్ పెట్టి పోస్ట్ రిలీజ్ ప్రమోషన్లు షురూ చేసింది. సమస్యల్లా రోహిత్ కు హీరోగా మార్కెట్ ఎప్పుడో డౌన్ అయిపోవడం. అతని టేస్ట్ మీద ఆడియన్స్ కి గౌరవమున్నా అది థియేటర్ కు వెళ్లి టికెట్లు కొనేంత కాదు. అదిరిపోయిందనే మాట వస్తే తప్ప అంత సులభంగా కదలరు. సుందరకాండకు ఇదే ఇబ్బందిగా మారింది. ఈశ్వర్ హీరోయిన్ శ్రీదేవి రీ ఎంట్రీ, లియోన్ జేమ్స్ సంగీతం, కమెడియన్ సత్య లాంటి ఎలిమెంట్స్ మరీ ఎక్కువ ఆసక్తిని కలిగించలేకపోయాయి. స్టోరీ పాయింట్ కూడా కొంచెం డిఫరెంట్ గా తీసుకోవడం అన్ని వర్గాల ప్రేక్షకులను కనెక్ట్ చేయించడంలో కొంచెం తడబడింది. ఇవన్నీ కొంచెం ప్రతికూలంగా ప్రభావం చూపించిన మాట వాస్తవం. అందుకే వీకెండ్ ని కీలకంగా భావించిన సుందరకాండ బృందం సక్సెస్ టూర్ తో ఆడియన్స్ ని కలుసుకోబోతోంది. వైజాగ్, కాకినాడ, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి ఇలా మొత్తం ఏపీ నగరాలను ఒక రౌండ్ వేయబోతోంది. ఇప్పుడు కనక పికప్ అయితే సెప్టెంబర్ 5 ఘాటీ, మదరాసి వచ్చేదాకా మంచి ఛాన్స్ ఉంటుంది. ఈ వారం రిలీజైన వాటిలో మలయాళం డబ్బింగ్ కొత్త లోక కొంచెం డీసెంట్ టాక్ తో మొదలవ్వగా మిగిలినవి ఎదురీదుతున్నాయి. మరి సుందరకాండ చివరి ఓవర్ లాంటి ఈ అవకాశాన్ని ఎలా వాడుకుంటుందో, జనాన్ని ఎలా రాబడుతోందో చూడాలి.

# అందరూ కనెక్ట్ అవుతారు



తనుజ్, శివానీ నాగరం లీడ్ రోల్స్‌లో నటిస్తున్న మూవీ 'లిటిల్ హార్ట్స్'. ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ బ్యానర్ పై దర్శకుడు సాయి మార్తాండ్ రూపొందించారు. 'నైన్టీస్ మిడిల్ క్లాస్ బయోపిక్' డైరెక్టర్ ఆదిత్య హాసన్ నిర్మించారు. ఈ సినిమాను నిర్మాతలు బన్నీ వాస్, వంశీ నందిపాటి థియేట్రికల్‌గా సెప్టెంబర్ 5న రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం నిర్మాత ఆదిత్య హాసన్ మాట్లాడుతూ, 'ఈ సినిమా కథ విన్నప్పుడు ఇది నా శైలి రచనతో ఉన్న కథ అనిపించింది. మనమంతా బాగా రిలేట్ అయ్యే కథ ఇది. ఇందులో సీరియస్ లవ్ స్టోరీ ఏం లేదు. టీనేజ్‌లో ఉండే ఇమ్మెచ్యూర్ లవ్ స్టోరీ చూపిస్తున్నాం. అది సరదాగా సాగుతుంది. సాంగ్స్ కూడా మనం ఈజీగా రిలేట్ అయ్యేలా డిజైన్ చేశాం. మనం మాట్లాడుకునే మాటలు, సందర్భానుసారం ఉపయోగించే పదాలే ఉంటాయి' అని తెలిపారు. 'వెబ్ సిరీస్‌లు ఇలాగే ఉండాలనే ట్రెండ్‌ను 'నైన్టీస్ మిడిల్ క్లాస్ బయోపిక్' బ్రేక్ చేసింది. ఇప్పుడు ఇది కూడా అలాగే సక్సెస్ అవుతుందనే నమ్మకంతో ఉన్నాం. ఈటీవీ విన్ నుంచి ఈ సినిమాని ప్రొడ్యూస్ చేయడం హ్యాపీగా ఫీలవుతున్నాం. ఈ మూవీలో హీరో, హీరోయిన్స్‌కు చదువురాదు. చదువు రాని అమ్మాయి, అబ్బాయి మధ్య జరిగే ఫన్నీ స్టోరీ ఇది. వంశీ నందిపాటి, బన్నీ వాస్ ఈ సినిమాను రిలీజ్ చేస్తున్నారు. దాదాపు 200 థియేటర్స్‌లో మా మూవీ ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. సెప్టెంబర్ 3న మూడు సెంటర్స్‌లో ఫ్రీ షోస్ ఇంటర్ విద్యార్థుల కోసం వేస్తున్నాం. సెప్టెంబర్ 4వ తేదీ నుంచి పెయిడ్ ప్రీమియర్స్ ప్రదర్శిస్తాం. ఈ సినిమా తప్పకుండా విజయం సాధిస్తుంది. ఈటీవీ విన్ నుంచి ఆరు భిన్నమైన సినిమాలు రాబోతున్నాయి' అని మరో నిర్మాత సాయికృష్ణ చెప్పారు.

# చరిత్ర సృష్టించిన బౌలర్

## నాలుగు బంతుల్లో నాలుగు వికెట్లు




దులీప్ ట్రోఫీలో మరో సంచలనం నమోదైంది. ఈ టోర్నమెంట్‌లో నార్త్ జోన్‌కు ఆడుతున్న జమ్మూకశ్మీర్ ఫాస్ట్ బౌలర్ ఆకిబ్ నబి దార్.. నాలుగు బంతుల్లో నాలుగు వికెట్లు (హ్యాట్రిక్‌తో పాటు) తీసి చరిత్ర సృష్టించాడు. టోర్నీ చరిత్రలోనే ఓ బౌలర్ ఈ ఘనత సాధించడం ఇదే తొలిసారి. అంతేకాక.. దులీప్ ట్రోఫీలోనే హ్యాట్రిక్ సాధించిన మూడో బౌలర్‌గా ఆకిబ్ నబి దార్ నిలిచాడు. గతంలో 1978/79 సీజన్‌లో నార్త్ జోన్ తరఫున కపిల్ దేవ్.. 2000/01 సీజన్‌లో వెస్ట్ జోన్‌కు ఆడుతున్న సాయిరాజ్ బహుతులే ఈ ట్రోర్నీలో హ్యాట్రిక్ సాధించాడు. వారిద్దరి తర్వాత ఆకిబ్ ఆ ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. ఈస్ట్ జోన్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో రెండో రోజు ఆటలో ఈ ఫీట్‌ని సాధించాడు ఆకిబ్. ఇన్నింగ్స్‌లోని 53వ ఓవర్ చివరి మూడు బంతులకు ముగ్గురు బ్యాట్స్‌మెన్లను పెవిలియన్ చేర్చాడు. విరాట్ సింగ్ (బౌల్డ్), మనిశి (ఎల్‌బడబ్ల్యూ), ముక్తర్ హుసేన్ (బౌల్డ్) రూపంలో ఆకిబ్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. ఆ తర్వాత 55వ ఓవర్ తొలి బంతికే సూరజ్ జైస్వాల్ (కీపర్ క్యాచ్) వికెట్‌ను తీశాడు. దీంతో వరుసగా నాలుగు బంతుల్లో నాలుగు వికెట్లు తీసిన ప్లేయర్‌గా రికార్డు సృష్టించాడు. అయితే ఆకిబ్ అంతటితో ఆగలేదు. 57వ ఓవర్ తొలి బంతికి మహ్మద్ షమీ వికెట్ కూడా తీసి ఐదు వికెట్ల ప్రదర్శనను నమోదు చేశాడు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com

## కారు, లారీ ఢీకొని ఇద్దరు మృతి ఐదు మందికి గాయాలు



**జహీరాబాద్, ఆగస్టు 31 (మన వార్త):** మారుతి 800 కారు, లారీ ఢీకొన్న సంఘటనలో ఇద్దరు చనిపోయినట్లు జహీరాబాద్ ఎస్ఐ కె వినయ్ కుమార్ పత్రికా ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం దండిగి వెంకటేష్ అనే వ్యక్తి తన భావ నాగేశ్వర్ రావు, భార్య వరలక్ష్మి, వారి పిల్లలు రిషికేశ్, హరి చందన, జాన్వీ, అక్క కొడుకు సాయి కుమార్ లతో కలిసి ఆదివారం సాయంత్రం 4 గంటలకు న్యాల్కల్ లోని నంది మందిరానికి వెళుతున్నారు. జహీరాబాద్ శివారు బీదర్ రోడ్డు రైల్వే గేటు దాటిన తర్వాత కొంత దూరం పోగానే ఎదురుగా జహీరాబాద్ వైపు వస్తున్న లారీ వేగంగా వచ్చి కారును ఢీకొన్నది. దండిగి వెంకటేశం కు అతని అక్క కొడుకు సాయి కుమార్ కు తీవ్రంగా, మిగతా వారికి పాక్షికంగా గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న జహీరాబాద్ పట్టణ సీఐ శివలింగం, ఎస్ఐ వినయ్ కుమార్, గ్రామీణ ఎస్ఐ కాశీనాథ్, పోలీసు సిబ్బంది వెళ్లి సహాయక చర్యలు చేపట్టి, క్షతగాత్రుల ను జహీరాబాద్ ఆసుపత్రికి తరలిస్తుండగా వెంకటేష్, సాయి కుమార్ మరణించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. మృతుడి బావ నాగేశ్వర్ రావు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## రాజీవ్ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం ఒకరి మృతి



**ఇల్లంతకుంట, ఆగస్టు 31 (మన వార్తా ప్రతినిధి):** సిద్ధిపేట జిల్లా గజ్వేల్ సమీపంలోని కొడకండ్ల దగ్గర ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.బైక్‌పై ఉన్న వ్యక్తులు రోడ్డు పై పడి ఒకరు మృతి చెందారు,మరొకరు గాయపడ్డారు.స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం అన్న తమ్ములు ఇద్దరు హైదరాబాద్ వెళుతుండగా మార్గమధ్యంలో తమ్ముడు,మృతి చెందాడు.వీరిది రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం దాచారం గ్రామానికి చెందిన వ్యక్తులు గా జక్కుల రామచంద్రం,నవీన్ అని గుర్తించారు.ఈ ప్రమాదంలో నవీన్ తలకు తీవ్ర గాయాలయి జక్కుల నవీన్ మృతి చెందారు మృతి ని కి భార్య వాణి ఒక కొడుకు ఒక కూతురు ఉన్నారు.ఈ ఘటనలో నవీన్ మరణించడంతో,కుటుంబంలో,గ్రామంలో తీవ్ర విషాదం చోటు చేసుకున్నాయి.ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## బాల నగర్ ఎస్ వై సి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమం



**వేములవాడ ఆగస్టు 31 ( మన వార్త ప్రతినిధి)** వేములవాడ బాల్ నగర్ ఎస్ వై సి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పుల్కం రాజు పాల్గొనడం జరిగింది. ఎస్ వై సి యూత్ సభ్యులు మాట్లాడుతూ మా యూత్ సభ్యులం అందరం గత 11 సంవత్సరాల నుండి వినాయక మండపం ఏర్పాటు చేసి చాలా ఘనంగా పూజా కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతుందని. యూత్ సభ్యులు తెలియజేశారు. మరియు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమానికి సహకరించిన దాతలు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## చిన్నక్రాంతి కాలనీ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా గణపతి హెూమం

**-ఘనంగా మహా అన్నప్రసాద వితరణ..**

**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, ఆగస్టు 31, మనవార్త.** గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ చెంగిచెర్ల చిన్న క్రాంతి కాలనీలో నిలుగొండ వరలక్ష్మి వెంకటేష్ గౌడ్, సుల్వ సుమలత రవీందర్ల ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ అన్నప్రసాద కార్యక్రమంలో, స్థానిక కాలనీల ప్రజలు,వివిధ పార్టీల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం గణపతి హెూమం ను ఎంతో వైభవంగా కన్నులవిందుగా నిర్వహించి, మధ్యాహ్నం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది. గణపతి ఆశీస్సులు ప్రజల అందరిపైనా ఉండాలని చిన్న క్రాంతి కాలనీ కమిటీ ఆ భగవంతున్ని కోరారు. రానున్న కాలంలో మరెన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు కాలనీ కొరకు చేపడతామని కమిటీ సభ్యులు తెలిపారు. దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.



## పీర్జాదిగూడలో వినాయక మండపాల సందర్శించిన తుంగతుర్తి రవి



**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి,ఆగస్టు 31, మనవార్త.** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు వినాయక మండపాలను సందర్శించి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్‌వి ఫౌండేషన్ వ్యవస్థాపకులు తుంగతుర్తి రవి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వినాయకుడి ఆశీస్సులతో పీర్జాదిగూడ అభివృద్ధి మరింత వేగంగా సాగాలి. యువత కూడా అభివృద్ధి పదం లో నడవాలని, పర్యావరణాన్ని కాపాడుతూ పండుగను సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా కాలనీల వాసులు, యూత్ సభ్యులు, సంఘు ప్రతినిధులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను విమర్శించే స్థాయి బిఆర్ఎస్ నేతలకు లేదు



**-పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్....**

**వేములవాడ ఆగస్టు 31 ( మన వార్త ప్రతినిధి)** ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను విమర్శించే స్థాయి బిఆర్ఎస్ నేతలకు లేదని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. వేములవాడ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి బిఆర్ఎస్ నేతలకు కనిపించడం లేదు అని, 10 సంవత్సరాలలో జరగని అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్న తమ నేత వేములవాడ శాసనసభ్యుడు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక విపరీత ఆరోపణలు చేస్తున్నారని వేములవాడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. ఆదివారం వేములవాడలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డివిజన్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, నాయకులు పుల్కం రాజు తో కలిసి ఆయన మాట్లాడుతూ కనీసం వార్డు మెంబర్గా కూడా గెలుపొందని వ్యక్తులు చవకబారు ఆరోపణలు చేస్తుంటే కాంగ్రెస్ పార్టీ ఊరుకోదు అని హెచ్చరించారు. వేములవాడలో జరుగుతున్న అభివృద్ధిపై ఎమ్మెల్యే మాట్లాడాలని డిమాండ్ చేస్తున్న గులాబీ నేతలకు అభివృద్ధి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మరోసారి ఇలాంటి ఆరోపణలు చేస్తే ఊరుకోమని పేర్కొన్నారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**రేగొండ, ఆగస్టు 31, మనవార్త ప్రతినిధి.** రేగొండ మండలంలో ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబ సభ్యులను జిల్లా కాంగ్రెస్ సేణులు ప్రజా ప్రతినిధులు ఆదివారం సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాంగ్రెస్ శ్రేణులు ముందుగా మండలంలోని పెద్దపల్లి గ్రామంలో అనారోగ్యంతో మరణించిన సకినాల నరసయ్య కుటుంబ సభ్యులను కలిసి మృతి చెందిన వారి చిత్రపటానికి పూలమాలలు శ్రద్ధ అంజలి ఘటించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని మనోధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. అలాగే భగీర్తిపేట గ్రామంలో అనారోగ్యంతో మరణించిన పెరుమాండ్ల రాయ మల్లమ్మ కుటుంబ సభ్యులను దుంపిల్లపల్లి గ్రామంలో గుండెపోటుతో మరణించిన చింతకుంట్ల రమణారెడ్డి కుటుంబ సభ్యులను కలిసి వారు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఆర్ సంస్థల చైర్మన్ రాష్ట్ర నాయకులు నాయినేని సంపత్ రావు,రేగొండ ఉమ్మడి మండల పిఏసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, జిల్లా నాయకులు మోడం ఉమేష్ గౌడ్, రాష్ట్ర బీసీ కోఆర్డినేటర్ సభ్యులు తాళ్ల పెల్లి దామోదర్ గౌడ్, మాజీ ఎంపిటిసి మైస బిక్షపతి, మండల నాయకులు పెరుమండ్ల తిరుపతి గౌడ్, శ్రీపతి సంతోష్ గౌడ్, పెండల ఉపేందర్, తాళ్లపల్లి రామన్న గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## 24 గంటల్లో హత్య కేసును ఛేదించిన పోలీసులు



**జమ్మికుంట, ఆగస్టు 31( మన వార్త ప్రతినిధి):** టేకుర్తి గ్రామంలో గర్భిణీ మహిళలను శనివారం దారుణంగా హత్య చేసిన విషయం విదితమే,హత్య కేసును 24 గంటల్లోనే పోలీసులు ఛేదించారు.కాగా ఆదివారం ఇన్చార్జి ఏసిపి సమక్షంలో నిందితులను హదరుపరచారు.మీడియా సమావేశంలో ఇన్చార్జి ఏసిపి వివరాలు వెల్లడించారు.ఇల్లంతకుంట మండలం టేకుర్తి గ్రామానికి చెందిన ముద్రబోయిన రాములు(40) ఒగ్గు కథ చెప్పుకుంటూ జీవిస్తాడు. 20 సంవత్సరాల క్రితము రాములుకు కనగర్తి కి చెందిన రేణుక (38)తో వివాహం జరుగగా వారికీ అభిలాష్ (21), బన్నీ తేజ (19) అను ఇద్దరు కుమారులు ఉన్నారు. రాములు వృత్తిరీత్యా వరంగల్ వెళ్తున్న క్రమంలో అక్కడే ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్న చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి కి చెందిన పెళ్ళై భర్తతో వేరుగా ఉంటున్న ముద్రబోయిన తిరుమల(35) తో పరిచయం పెరిగి 7 సంవత్సరాల క్రితం ఆమెను రెండవ వివాహం చేసుకొని టేకుర్తిలో వేరు కాపురం పెట్టారు. ఈ క్రమంలో రాములు మొదటి భార్య మరియు కొడుకులు ఆమెపై కక్ష్య పెంచుకొని ఆమెతో తరచు గొడవ పడుతుండేవారు. ఈ క్రమంలో తిరుమల గర్భవతి అయి ప్రస్తుతం 7 నెలల గర్భవతిగా ఉంది. మొదటి నుండి తిరుమలకు గర్భం రావడం ఇష్టం లేని రాములు , అప్పటికే తిరుమల పై కక్ష్య పెట్టుకున్న మొదటి భార్య, ఆమె కుమారులు తిరుమలను ఎలాగైనా చంపేయాలని నిర్ణయించుకొని రాములు చిన్న కుమారుడైన బన్నీతెజను తిరుమలను చంపడానికి ప్రేరేపించి అదను చూసి ఆమె ఒంటరిగా ఉన్న సమయంలో ముందుగానే కొనుక్కున్న కత్తితో బన్నీతెజను పంపించి విచక్షణరహితంగా ఆమె గొంతు కోసి , కత్తితో పొడిచి చంపివేయడం జరిగిందని తెలిపారు.ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకున్న ఇల్లంతకుంట పోలీస్ లు,హుజురాబాద్ ఇంచార్జి ఏసీపీ శ్రీనివాస్ జీ పారిపోతున్న నిందితులను అరెస్ట్ చేసి వారి నుండి నేరానికి ఉపయోగించిన ఆయుధాన్ని స్వాధీనపర్చుకుని నింధులను కోర్టులో హాజరుపరచనున్నారు. నేరం జరిగిన తర్వాత అతి తక్కువ సమయంలో చాకచక్యంగా వ్యవహారించి నిందితులను పట్టుకున్న జమ్మికుంట రురల్ సీఐ కె. లక్ష్మీనారాయన మరియు ఇల్లంతకుంట ఎస్సై క్రాంతి కుమార్ ని పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం అభినందించారు. కార్యక్రమంలో జమ్మికుంట సీఐ, హుజురాబాద్ రురల్ సీఐ లు రామకృష్ణ , పులి వెంకట్ , వీణవంక, సైదాపుర్ ఎస్సైలు ఏ .తిరుపతి , సీ హెచ్ తిరుపతి లు పాల్గొన్నారు.

## అందమైన చేతిరాతతో అత్యుత్తమ మార్కులు



**సిరిసిల్ల, ఆగష్టు 31(మనవార్త)** సిరిసిల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బద్దె నపల్లి మండలం తంగేళ్ల పల్లి జిల్లా సిరిసిల్లలో ఉచిత చేతి రాత శిక్షణ కార్యక్రమం జరిగింది.పాఠశాల విద్యాభ్యాసం నుండే చేతిరాతలో పట్టు సాధించాలి, పోటీ పరీక్షలలో మంచి మార్కులు సాధించవచ్చు అని అంతర్జాతీయ చేతిరాత నిపుణులు దిడ్డి సతీష్ అన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని పై అధికారుల ఆదేశాల మేరకు బద్దెనపల్లి మండలం తంగేళ్ల పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు అంతర్జాతీయ చేతిరాత నిపుణులు దిడ్డి సతీష్ చే చేతిరాత శిక్షణ కార్యక్రమం పాఠశాల విద్యార్థులకు నిర్వహించడం జరిగింది.100 రోజుల సాధన లో విద్యార్థులు అందమైన చేతి రాత, పరీక్షల్లో ఎలా రాయాలి, వేగంగా ఎలా రాయాలి, నోట్స్ ఎలా ప్రిపేర్ చేసుకోవాలి మొదలగు విషయాలు బోధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.రాజు కుమార్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు ఇంగ్లీష్ చేతిరాతయందు దిడ్డి సతీష్ అంతర్జాతీయ చేతిరాత నిపుణులు చే మెలకువలు, పెన్ను పట్టుకునే పద్ధతి, అక్షర సక్రమంగా ఎలా రాయాలి, ఎలా కూర్చోవాలి ,అక్షర ఒకే విధంగా ఎలా రాయాలి, సులభంగా వేగంగా ఎలా రాయాలి, మొదలగు అంశాల గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది. పాఠశాలలో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ఎన్నో నిర్వహించడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. విద్యార్థులందరూ ప్రతిరోజు 20 నిమిషాలు చక్కగా ప్రాక్టీస్ చేసినట్లయితే 21 రోజుల్లో చక్కని చేతిరాత మీ సొంతం అవుతుందని ఆ చక్కని చేతి ద్వారా పరీక్షల్లో ఎక్కువ మార్కులు సంపాదించుకోవచ్చు అని మరియు నోట్స్ చక్కగా ప్రిపేర్ చేసుకోవచ్చు అని తెలిపారు అలాగే చేతిరాత పుస్తకాలను విద్యార్థులకు అందజేయడం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి. రాజు కుమార్ , చేతి రాత ఇంచార్జి కత్తి స్వరూప రాణి, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.